వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

విలేకరులు కావలెను
విశాఖ సమాచారమ్
తెలుగు దినపత్రికకు దిగువ తెలిపిన ప్రాంతములలో విలేకరులు కావలెను.
పాయకరావుపేట, కోటవురట్ల, నర్సీపట్నం, అడ్డురోడ్డు, తాళ్లపాలెం, ఎస్.కోట, కొత్తవలస, పెందుర్తి, ఆనందపురం, తగరపువలస, విజయనగరం, శ్రీకాకుళం రూరల్.
సంప్రదించండి : 9393949345, 7013785256

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 171 విశాఖపట్నం, 19 ఏప్రియల్ 2023 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## వెబ్ ల్యాండ్‌లో మ్యుటేషన్ పనులు వేగవంతం చేయండి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): భూముల లావాదేవీలు జరిగినప్పుడు వెబ్ ల్యాండ్ లో ఎప్పటికప్పుడు మ్యుటేషన్ పనులు చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎ మల్లికార్జున అధికారులను ఆదేశించారు . మంగళవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరం నుండి రెవెన్యూ డివిజనల్ అధికారులు, మండల తహసీల్దారులు , రెవిన్యూ అధికారులు మరియు విఆర్ఓ లతో జాయింట్ కలెక్టర్ కె యస్ విశ్వనాథన్ తో కలిసి రెవిన్యూ శాఖ పనులపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మీసేవ, ఏపీ సేవ, స్పందన ద్వారా ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులపై సమీక్షించి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఏపీఐఐసి, ఎన్ హెచ్ 16, రైల్వేస్ భూములకు సంబంధించి మ్యుటేషన్ పనులు పెండింగ్ లేకుండా చూడాలన్నారు. వైయస్సార్ శాశ్వత భూ హక్కు , భు రక్ష రి సర్వే పనులు నిర్ణీత కాల వ్యవధి లో పూర్తి చేయాలని అధికారులకు తెలిపారు. జగనన్న హౌసింగ్ కాలనీ ల్యాండ్ పూలింగ్ సమయంలో ఇండ్ల నిర్మాణానికి అనువైన భూములను సేకరించి అన్ని మౌలిక సదుపాయాలు ఉండేటట్లు చూడాలన్నారు. గాజువాక హౌసింగ్ కి సంబంధించి జీవో 301,388 పై ప్రజలకు సచివాలయాలు ద్వారా అవగాహన కల్పించాలని అన్నారు . పంపిణీకి సిద్ధంగా ఉన్న భూ పట్టాలను ప్రజలకు వెంటనే అందించాలని అన్నారు . జిల్లాలో శాశ్వత భవనాలు లేని తహసీల్దార్ , రెవెన్యూ డివిజనల్ కార్యాలయాల నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ ఆర్డీవోలుకు తెలిపారు. జిల్లాలో రెవెన్యూ శాఖలో నాల్గవ తరగతి ఉద్యోగుల దీర్ఘ కాల సమస్యలను పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. రెవెన్యూ ఉద్యోగులందరూ ప్రభుత్వం కల్పించిన ఉచిత హెల్త్ చెక్ అప్ సేవలను వినియోగించుకోవాలని అన్నారు. క్షేత్ర సిబ్బంది పూర్తి స్థాయిలో పనిచేసి భూములకు సంబందించిన పనులు , స్పందన వినతులు పరిష్కరించి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా నుండి జిల్లా జాయింట్ కలెక్టర్ కె ఎస్ విశ్వనాథన్, డిఆర్వో శ్రీనివాసమూర్తి , ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ , ఎస్డీసీలు, ఎలక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అవినాష్‌కు ముందే తెలుసు

### వివేకా హత్యపై సీబీఐ వాదన



మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైకాపా ఎంపీ అవినాష్‌రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. సీబీఐ తరఫు న్యాయవాదులు తమ వాదనలు వినిపించారు. అవినాష్ నుంచి మరింత సమాచారం సేకరించాల్సి ఉందని.. ఆయనకు ముందస్తు బెయిల్ ఇవ్వొద్దని కోర్టును కోరారు.

"వివేకా హత్య కుట్ర అవినాష్‌రెడ్డికి ముందే తెలుసు. గత నాలుగు విచారణల్లో ఆయన సహకరించలేదు. దర్యాప్తులో శాస్త్రీయ, సాంకేతిక ఆధారాలను సేకరించాం. హత్యకు ముందు.. ఆ తర్వాత అవినాష్ ఇంట్లో సునీల్ యాదవ్, ఉదయ్ ఉన్నారు. హత్యను గుండెపోటుగా ఎందుకు చిత్రీకరించారో తెలియాలి. హత్య జరిగినరోజు ఉదయం అవినాష్‌రెడ్డి జమ్మలమడుగుకు దగ్గర్లో ఉన్నట్లు చెప్పారు. మొబైల్ సిగ్నల్స్ చూస్తే ఆయన ఇంట్లోనే ఉన్నట్లు తెలుస్తోంది. ఆ రాత్రంతా తన ఫోన్‌ను అసాధారణంగా వినియోగించినట్లు గుర్తించాం" అని సీబీఐ తరఫు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. అనంతరం విచారణను హైకోర్టు మధ్యాహ్నం 2.30 గంటలకు వాయిదా వేసింది.

వివేకా హత్యకేసులో విచారణకు రావాలంటూ సీబీఐ మరోసారి నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో ఎంపీ అవినాష్‌రెడ్డి తెలంగాణ హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే.

(మిగతా 2లో)

## చందనోత్సవంలో పారిశుద్ధ్యం, తాగు నీటిపై ప్రత్యేక శ్రద్ధ



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఈ నెల 23వ తేదీన జరిగే శ్రీ వరహాల లక్ష్మీ నరసింహ స్వామి చందనోత్సవంలో భక్తులకు ఎటువంటి లోటుపాట్లు రాకుండా జివిఎంసి తరఫున అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు జివిఎంసి కమిషనర్ సీ ఎం సాయికాంత్ వర్మ తెలిపారు. మంగళవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయంలో ఆయన చాంబర్లో సింహాచలం దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, జివిఎంసి ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి నిజ రూప దర్శనానికి వేలాదిగా భక్తులు వస్తారని, వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని పారిశుధ్యం, త్రాగునీరు, విద్యుత్తు, పార్కింగ్, తదితర పనులను సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. భక్తులకు దాతలు అందించే ప్రసాదాలు, ఇతర పానీయాలు యొక్క వ్యర్థాలను ఎప్పటికప్పుడు పారిశుధ్య సిబ్బంది చేతొలగించాలని, దర్శనానికి వచ్చే భక్తులతో పాటు క్యూలైన్లో ఉన్న భక్తులకు సమృద్ధిగా త్రాగునీరు అందించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పార్కింగ్ ప్రాంతాలను గుర్తించి భక్తులకు ఇబ్బంది లేకుండా వారు సులువుగా దర్శనం చేసుకునే అవకాశం కల్పించాలని అధికారులను ఆదేశించారు.

ముఖ్యంగా నగరంలో ప్లాస్టిక్ నిషేధం ఉన్నందున స్వాగత బ్యానర్లు, ప్రచార బ్యానర్లు క్లాత్ బ్యానర్లే వాడే విధంగా చూడాలన్నారు. అలాగే దాతలు, భక్తులు పంపిణీ చేసే ఆహార పదార్థాలు, పానీయాలు, ప్లాస్టిక్ వస్తువులతో కాకుండా పేపర్ ప్లేట్ల తో అందించే విధంగా ఉండేటట్లు వారికి అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.

(మిగతా 2లో)

## వేసవి రద్దీకి దక్షిణ మధ్య రైల్వే 62 ప్రత్యేక రైళ్లు



వేసవి కాలంలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక రైళ్లను నడపనున్నట్టు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. సికింద్రాబాద్ -దనపూర్‌బీ నాందేడ్ - ఈరోడ్‌బీ సంబల్‌పూర్-కోయబత్తూరు మధ్య మొత్తంగా 62 రైలు సర్వీసులు నడపనున్నట్టు సీపీఆర్వో సీహెచ్ రాకేశ్ తెలిపారు. దేశంలోని పలు ప్రాంతాలకు సేవలందించే ఈ ప్రత్యేక రైళ్ల ఆగే స్టేషన్ల వివరాలతో పాటు సర్వీసులందించే రోజులు, బయల్దేరే వేళల వివరాలతో ఓ ప్రకటన విడుదల చేశారు.

సికింద్రాబాద్-దనపూర్ (03226) రైలు మే 5నుంచి జులై 2వరకు ప్రతి ఆదివారం ఉదయం 10గంటలకు బయల్దేరి మరుసటి రోజు రాత్రి 7గంటలకు దనపూర్ చేరుకోనుంది. అలాగే, దనపూర్ నుంచి సికింద్రాబాద్ (03225) వెళ్లే రైలు మే 4 నుంచి జూన్ 29వరకు ప్రతి గురువారం రాత్రి 8.50గంటలకు బయల్దేరి మరుసటి రోజు శనివారం తెల్లవారుజామున 4.40గంటలకు సికింద్రాబాద్‌కు చేరుకుటుంది. సికింద్రాబాద్‌లో బయల్దేరే ఈ ప్రత్యేక రైలు కాజీపేట, పెద్దపల్లి, రామగుండం, బెల్లంపల్లి, సిర్పూర్, కాగజ్‌నగర్, బల్లార్షా, నాగ్‌పూర్, ఇటార్సి, జబల్‌పూర్, కంటి, సాత్నా, మాణిక్‌పూర్, ప్రయాగ్‌రాజ్, ఛెయోకి, పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ, బక్సర్, ఆరా స్టేషన్ల మీదుగా ఇరువైపులా సేవలందించనుంది.

నాందేడ్ -ఈరోడ్(07189) రైలు ఏప్రిల్ 21 నుంచి జూన్ 30 వరకు ప్రతి శుక్రవారం మధ్యాహ్నం 2.20గంటలకు బయల్దేరి మరుసటి రోజు మధ్యాహ్నం 2గంటలకు ఈరోడ్‌కు చేరుకోనుంది. అలాగే, ఈరోడ్ - నాందేడ్ (07190) రైలు ఏప్రిల్ 23 నుంచి మే 7వరకు ప్రతి ఆదివారం ఉదయాన్నే 5.15గంటలకు బయల్దేరి సోమవారం ఉదయం 7.30గంటలకు గమ్యస్థానానికి చేరుకుటుంది. నాందేడ్-ఈరోడ్-నాందేడ్ రైలు ముద్‌ఖేడ్, ధర్మాబాద్, బాసర, నిజామాబాద్, కామారెడ్డి, సికింద్రాబాద్, నల్గొండ, మిర్యాలగూడ, పిడుగురాళ్ల, గుంటూరు,

(మిగతా 2లో)

## జీ 20 హెల్త్ వర్కింగ్ గ్రూప్ మీటింగ్ ఆఖరి సమావేశం



విజయవాడ, (పీఐబీ): ఈరోజు జరిగిన 2వ జీ 20 హెల్త్ వర్కింగ్ గ్రూప్ మీటింగ్ ముగింపు సమావేశంలో కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియా కీలకోపన్యాసం చేశారు. "జీ 20 హెల్త్ వర్కింగ్ గ్రూప్‌గా, ప్రపంచ ఆరోగ్య భవిష్యత్ ఆర్కిటెక్చర్ కోసం సంయుక్తంగా సానుకూల ప్రభావాన్ని సృష్టించే దిశగా మేము సరైన దిశలో పయనిస్తున్నాము", అని కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి, జీ 20 సభ్య దేశాల నుండి ఆహ్వానించబడిన ప్రతినిధులందరి పట్ల భారతదేశం యొక్క ప్రతిపాదిత ఆరోగ్య ప్రాధాన్యతలతో తమ ప్రాధాన్యతలను సమలేఖనం చేసినందుకు దేశాలు మరియు అంతర్జాతీయ సంస్థలకు తన కృతజ్ఞతను తెలియజేసారు. కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్ కూడా సభలో ప్రసంగించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలపై కోవిడ్-19 మహమ్మారి ప్రభావాన్ని డాక్టర్ మాండవియ నొక్కిచెప్పారు. "మహమ్మారి పై భయాందోళన, నిర్లక్ష్యం యొక్క చక్రాన్ని మహమ్మారి అలసట అలసత్వాన్ని సమిష్టిగా విచ్ఛిన్నం చేయడం మహమ్మారి సంసిద్ధత, నివారణ మరియు ప్రతిస్పందనపై మన కొనసాగుతున్న ప్రయత్నాలను తగ్గించనివ్వకుండా ఉండటం చాలా అవసరం." అని అన్నారు. "ఇటలీ మరియు ఇండోనేషియా ప్రెసిడెన్సీ సమయంలో తెచ్చిన ఊపును కొనసాగించడానికి మరియు ఆరోగ్య అత్యవసర పరిస్థితుల సంసిద్ధత, నివారణ మరియు ప్రతిస్పందన కోసం ఇప్పటివరకు చేసిన ప్రయత్నాలను ఏకీకృతం చేయడానికి భారతదేశం యొక్క జీ 20 ప్రెసిడెన్సీ ప్రణాళికలు వేస్తోంది." అని పేర్కొన్నారు.ఇంకా, డాక్టర్ మాండవ్య వైద్యపరమైన ప్రతిఘటనల కోసం ఒక అధికారిక ప్రపంచ సమన్వయ యంత్రాంగం యొక్క అవసరాన్ని హైలైట్ చేశారు మరియు మెడికల్ కౌంటర్‌మెజర్స్ ఎజెండాపై ప్రయత్నాలను

(మిగతా 2లో)

## వైద్య సేవల్లో నిర్లక్ష్యం వద్దు



విజయనగరం: పేద, బడుగు, బలహీన వర్గ ప్రజలు వైద్య పరంగా ఎటువంటి ఇబ్బందులూ పడకూడదన్న ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలోని ప్రతి జిల్లాకూ ప్రభుత్వ వైద్య కళాశాలను మంజూరు చేశారని ఏపీ శాసనసభ ఉప సభాపతి కోలగట్ల వీరభద్ర స్వామి తెలిపారు. అందులో భాగంగా విజయనగరం జిల్లాకు ప్రభుత్వ వైద్య కళాశాల రావడం రోగులకు ఎంతగానో ఉపయోగకరమన్నారు. వైద్యసేవలను అందించడంలో సిబ్బంది నిర్లక్ష్యం వహించవద్దని స్పష్టం చేశారు. మంగళవారం జిల్లా సర్వజన ఆస్పత్రిని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఐసీయూ, క్యాజువాలిటీ, ఇతర వార్డులను పరిశీలించి రోగులతో మాట్లాడారు. వారికి అందుతున్న సేవలపై ఆరా తీశారు. ఆయన పర్యటన సమయంలో వార్డుల్లో ఏసీలు సక్రమంగా పనిచేయకపోవడంతో సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రోగులు ఉక్కపోతతో ఎలా ఉండగలరని, తక్షణమే వాటిని అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఎంతో సదుద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ ఆసుపత్రులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలూ కల్పిస్తున్నారని గుర్తు చేశారు. రోగులకు చిన్నపాటి అసౌకర్యం కలిగినా ఉపేక్షించబోమని హెచ్చరించారు. ప్రధానంగా పారిశుధ్య లోపం లేకుండా చూడాలన్నారు. అనంతరం ఆసుపత్రి సిబ్బందితో సమావేశమయ్యారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న పడకలు, వైద్య కళాశాలలో తరగతుల ప్రారంభం, వైద్యుల వివరాలు, రోగులకు అందిస్తున్న

(మిగతా 2లో)

Sugar Free
Fitearly
నడివయస్కులకు దివ్య శక్తి
ఫిట్ ఎర్లీ
थकावट से सत्वर उपसमन
फिट एर्ली
వివిధ వృత్తి, ఉద్యోగాలలో అలసటకు లోనై నీరసించి పోతున్నారా?
మందులు మింగలేక, చక్కెరతో కూడిన ఎనర్జీ బూస్టర్లు సేవించలేకపోతున్నారా?
దిగులు చెందకండి.
"ఫిట్ ఎర్లీ" మిమ్మల్ని నిరంతరం
శక్తివంతం గాను, ఉత్సాహవంతంగాను ఉంచుతుంది.
సోయప్రోటీన్,
వే ప్రోటీన్,
బ్రాహ్మి,
హరితకి,
సీ భక్తారన్,
శొంఠి,
తులసి,
అశ్వగంధ
తదితర హిమాలయముల నుండి సేకరించిన విశిష్ఠ వన మూలిక సమ్మిళితమైన "ఫిట్ ఎర్లీ" విశిష్టానుభవం గల పరిశోధకులచే రూపొందించబడింది. అంతేకాక ప్రఖ్యాత వైద్యరంగ పరిశోధన శాలలో అన్ని విధములుగా పరిక్షించబడి సంతృప్తి కరమైన ఫలితాలను ప్రకటించుకోబడిన ఉపాహారం

ఆంధ్రప్రదేశ్‌లో డీలర్‌షిప్ వివరాలకు సంప్రదించండి
ఎస్.వీరభద్రరావు : సెల్: 8247526179
ఈ-మెయిల్: surampudi43@gmail.com
HERBINDO LABS PVT LTD.
2-2-642/1/1/1A, Sadguru Krupa,
Street No 16,
Amberpet, Hyderabad - 500013,
Telangana, India
E-Mail: herbindolabs@gmail.com
Mob: +91 9704885252
GSTN: 36AAECH6684G1ZA
CIN: U24100TG2018PTC127052

(మొదటి పేజీ తరువాయిలు)

## అవినాష్‌కు ముందే తెలుసు

పిటిషన్ తేలే వరకు మధ్యంతర ముందస్తు బెయిల్ ఇవ్వాలని న్యాయస్థానాన్ని ఆయన కోరారు. "వివేకా హత్యతో నాకు ఎలాంటి సంబంధం లేదు. దస్తగిరి వాంగ్మూలం మేరకు నన్ను ఇరికించాలని సీబీఐ చూస్తోంది. నిందితుడిగా చేర్చి అరెస్టు చేసే ఉద్దేశంలో సీబీఐ ఉంది. ఆశ్చర్యంగా గూగుల్ టేకవుట్ డేటాను తెరపైకి తెచ్చింది. ఒక వ్యక్తి ఎక్కడున్నారో గూగుల్ టేకవుట్ డేటా చెప్పలేదు. నాలుగేళ్లలో అనేక పరిణామాల తర్వాత నన్ను లక్ష్యంగా చేసుకున్నారు. నన్ను అరెస్టు చేయకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలి.. ఒక వేళ అరెస్టు చేస్తే బెయిల్‌పై విడుదల చేసేలా సీబీఐని ఆదేశించాలి" అని బెయిల్ పిటిషన్‌పై అవినాష్‌రెడ్డి అభ్యర్థించారు.

### చందనోత్సవంలో పారిశుద్ధ్యం, తాగు నీటిపై ప్రత్యేక శ్రద్ధ

ఈ కార్యక్రమంలో సింహాచలం దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ త్రినాథరావు, జివిఎంసి అదనప కమిషనర్ డాక్టర్ వి సన్యాసిరావు ,పట్టణ ప్రణాళిక అధికారి సునీత, జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, పర్యవేక్షక ఇంజనీర్ వేణుగోపాల రావు తదితరులు పాల్గొన్నారు.

### వేసవి రద్దీకి దక్షిణ మధ్య రైల్వే 62 ప్రత్యేక రైళ్లు

తెనాలి, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కాట్పాడి, జోలర్‌పేట్, సేలం స్టేషన్ల మీదుగా సర్వీసులు అందించనున్నాయి. సంబల్‌పూర్-కోయంబత్తూరు(08311) రైలు ఏప్రిల్ 19 నుంచి జూన్ 28వరకు ప్రతి బుధవారం ఉదయం 10.55గంటలకు బయల్దేరి మరుసటి రోజు రాత్రి 9.40గంటలకు కోయంబత్తూర్ చేరుకోనుంది. అలాగే, కోయంబత్తూరు- సంబల్‌పూర్ రైలు (08312) రైలు ఏప్రిల్ 21 నుంచి జూన్ 30 వరకు ప్రతి శుక్రవారం మధ్యాహ్నం 12గంటలకు బయల్దేరి మరుసటి రోజు రాత్రి 9.15గంటలకు సంబల్‌పూర్ చేరుకోనుంది. ఈ సర్వీసులు బార్గఢ్ రోడ్, బాలాన్‌గిర్, తిట్లాగఢ్, కేసింగ, మునిగూడ, రాయగడ, పార్వతీపురం, బొబ్బిలి, విజయనగరం, కొత్తవలస, దువ్వాడ, అనకాపల్లి, సామల్‌కోట్, రాజమండ్రి, నిడదవోలు, భీమవరం జంక్షన్, కైకలూరు, గుడివాడ, విజయవాడ, తెనాలి, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, పెరంబూరు, అరక్కోణం, కాట్పాడి, జోలర్‌పట్టి, సేలం, ఈరోడ్, తిరుప్పూర్ స్టేషన్ల మీదుగా ఈ ప్రత్యేక రైళ్లు సర్వీసులందించనున్నాయి.

### జీ 20 హెల్త్ వర్కింగ్ గ్రూప్ మీటింగ్ ఆఖరి సమావేశం

ఏకీకృతం చేయడం మరియు సమన్వయం చేయడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఆరోగ్య సేవల డెలివరీలో టెక్నాలజీ వినియోగాన్ని ప్రోత్సహించడం, ప్రపంచవ్యాప్తంగా డిజిటల్ విభజనను తగ్గించడం మరియు డిజిటల్ పబ్లిక్ వస్తువులను ప్రోత్సహించడం వంటి ఉద్దేశ్యంతో భారతదేశం డిజిటల్ ఆరోగ్యం మరియు ఆవిష్కరణల అజెండాను ప్రతిపాదించిందని కూడా ఆయన పేర్కొన్నారు. భారతదేశం యొక్క జీ 20 ప్రెసిడెన్సీ నినాదం 'వసుధైవ కుటుంబం' మూలాధారం ప్రాచీన భారతీయ తత్వశాస్త్రంలో ఉందని కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్ పునరుద్ఘాటించారు. సరసమైన ధరలకు సమానమైన వైద్య సేవల ప్రాప్యతను నిర్ధారించే సుస్థిరమైన ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలను, జాతీయ సరిహద్దుల్లోని ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ సృష్టించవలసిన అవసరాన్ని నొక్కి చెప్పారు.

కేంద్ర ఆరోగ్య కార్యదర్శి శ్రీ రాజేష్ భూషణ్, 'ఏకీకృత వైద్య విధానం' ద్వారా సమీకృత ప్రపంచ వైద్య ఫ్రేమ్‌వర్క్ యొక్క ఆవశ్యకతను మరియు యాంటీమైక్రోబయల్ రెసిస్టెన్స్ (%రూవీ=%) సవాలును ఎదుర్కోవాల్సిన అవసరాన్ని హైలైట్ చేశారు. అందరికీ 'యూనివర్సల్ హెల్త్ కవరేజ్' అందేలా సమిష్టిగా కృషి చేసేందుకు ప్రతి ఒక్కరూ తమ చర్చలను కొనసాగించాలని ఆయన కోరారు. శ్రీ రాజేష్ కొటేచా, సెక్రటరీ, ఆయుష్ మంత్రిత్వ శాఖ, డాక్టర్ రాజీవ్ బహ్ల్, సెక్రటరీ, హెల్త్ రీసెర్చ్ మరియు డీ జీ, ఐ సీ ఎమ్ ఆర్‌బీ శ్రీ లవ్ అగర్వాల్, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి, జీ 20 సభ్య దేశాల ప్రతినిధులు, ప్రత్యేక ఆహ్వానిత దేశాలు, అంతర్జాతీయ సంస్థలు, ఫోరమ్‌లు మరియు డబ్ల్యూ హెచ్ ఓ, వరల్డ్ బ్యాంక్, డబ్ల్యూ ఈ ఎఫ్ మొదలైన భాగస్వాములు మరియు కేంద్ర ప్రభుత్వ సీనియర్ అధికారులు కూడా పాల్గొన్నారు.

### వైద్య సేవల్లో నిర్లక్ష్యం వద్దు

సౌకర్యాలపై ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పద్మ లీల వివరించారు. మౌలిక సదుపాయాలకు సంబంధించి ఏమైనా అవసరాలు ఉంటే తనను సంప్రదించాలని, వెంటనే పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటానని ఈ సందర్భంగా కోలగట్ల హామీ ఇచ్చారు.

**వైద్య కళాశాలతో ఇక్కడే అందుబాటులో అధునాతన వైద్య సేవలు..**

గతంలో ఏదైనా అత్యవసర సందర్భంలో మెరుగైన వైద్యం కోసం జిల్లా ప్రజలకు విశాఖ కే జి హెచ్ దిక్కుగా ఉండేదని, వైద్య కళాశాల రాకతో ఇప్పుడు ఇక్కడే అధునాతన సేవలు రోగులకు అందుతాయని కోలగట్ల తెలిపారు. ఆసుపత్రి వద్ద మీడియాతో ఆయన మాట్లాడారు. ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, సీనియర్ డాక్టర్లు 24 గంటలూ అందుబాటులో ఉంటారని, ఆధునిక వైద్య పరికరాలన్నీ సమకూరుతాయని చెప్పారు. ఆసుపత్రిలో పడకల సంఖ్య పెరిగిందన్నారు. సామాన్య ప్రజానీకానికి వైద్య పరంగా ఇది ఒక భరోసా అన్నారు. వైద్య కళాశాల పనులు శరవేగంగా జరుగుతున్నాయని, ఈ విద్యా సంవత్సరం నుంచి తరగతులు ప్రారంభమవుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా కరోనా కేసులు అధికమవుతున్నాయని, ఎటువంటి పరిస్థితి వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని వైద్యాధికారులకు సూచించినట్లు చెప్పారు. ప్రజలు కూడా వైద్యం కోసం కార్పొరేట్ ఆసుపత్రులను ఆశ్రయించి, ఆర్థికంగా ఇబ్బందులు పడవద్దని, ప్రభుత్వ ఆసుపత్రి సేవలను వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమం లో ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ అప్పలనాయుడు, హెచ్ డి సి సభ్యులు డాక్టర్ వి.ఎస్.ప్రసాద్, రామేశ్వరరావు రామారావు, వైద్యాధికారులు సత్య ప్రభాకర్, గోషా గైనకోలజిస్ట్ డా. అరుణ శుభశ్రీ, కార్పొరేటర్లు పిన్నింటి కళావతి, సత్యవతి, వైద్యులు పాల్గొన్నారు.

## పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టిసారించండి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): పారిశుధ్యం పై నిర్లక్ష్యం వహించకుండా ప్రత్యేక దృష్టిసారించాలని జివిఎంసి కమిషనర్ సీ ఎం సాయి కాంత్ వర్మ ప్రజా ఆరోగ్యపు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 4వ జోన్, 31వ వార్డు, ఎంఎస్ఎఫ్-4, బీచ్ రోడ్ లోని జివిఎంసి స్విమ్మింగ్ పూల్, వైయస్సార్ వ్యూ పాయింట్ (సీతకొండ), కాపులప్పాడ డంపింగ్ యార్డు తదితర ప్రాంతాలలో పర్యటించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి నగరాన్ని పరిశుభ్ర నగరంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. నగరంలో వ్యర్థాలు అక్కడక్కడ కనిపిస్తున్నాయని వాటిని ఎప్పటి కప్పుడు తొలగించాలని అధికారులను ఆదేశించారు. వార్డులో పారిశుధ్య కార్మికులు యొక్క ఫేస్ మస్తర్ వేసే విధానాన్ని పరిశీలించి, వారు పనిచేసే కాలంతోపాటు డోర్ టు డోర్ చెత్త సేకరణ నూరు శాతం జరిగే విధంగా చూడాలని ఆదేశించారు.

ఎంఎస్ఎఫ్-4ను సందర్శించి వ్యర్థాలు ఎన్ని టన్నులు వస్తున్నాయి... ఎన్ని టన్నులు కాపులప్పాడకు వెళుతున్నాయని, మిషనరీ పని చేసే విధానాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. తదుపరి ఆర్కే బీచ్ రోడ్ లో ఉన్న జివిఎంసి స్విమ్మింగ్ పూల్ ను సందర్శించి పనులు వేగవంతం చేసి త్వరితగతిన ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వైయస్సార్ వ్యూ పాయింట్ ను సందర్శించి అక్కడ జరుగుతున్న పనులపై అధికారులకు కొన్ని సూచనలు చేశారు. అనంతరం కాపులప్పాడ డంపింగ్ యార్డును సందర్శించి అక్కడ జరుగుతున్న బయోమైనింగ్ పనులను పరిశీలించారు. అవసరమైతే మరో యూనిట్ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ పర్యటనలో 31వ వార్డు కార్పొరేటర్ బిపెన్ జైన్, అదనపు కమిషనర్ డాక్టర్ వి సన్యాసిరావు, ప్రధాన ఇంజనీరు రవికృష్ణ రాజు, జోనల్ కమిషనర్లు శివప్రసాద్, కనకమహాలక్ష్మి, విజయలక్ష్మి, పర్యవేక్షిక ఇంజనీర్లు సత్యనారాయణ రాజు, శ్యాంసన్ రాజు, ఏఎంఓహెచ్ డాక్టర్ ఎన్ కిషోర్, కార్యనిర్వాహకా ఇంజనీర్లు, డిప్యూటీ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## 108.104. వాహనాలు అత్యవసర పరిస్థితులోరాక. ప్రాణాలు పోగొట్టుకుంటున్న ఆదివాసిలు



అరకులోయ, (విశాఖ సమాచారమ్): మంగళవారం ముంచంగి. పుట్టు మండలము.లక్ష్మీపురం పంచాయతీ కర్లపాదోర్ గ్రామంలో నిన్న అనగా తేదీ17.04.2023న ఏపీ కాంగ్రెస్ పార్టీ ఆదివాసి చైర్ పర్సన్ మరియు అరకు వ్యాలీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి. పాచి పెంట శాంతకుమారి పర్యటనలో భాగంగా గ్రామంలో పెద్ద వాగు పారే గడ్డ వలన గ్రామ ప్రజలు నానవస్తపడుతున్నారు. ఇప్పుడు అధికారంలో ఉన్న ఎంపీటీసీ ఎంపీపీ జడ్పిటిసి మరియు ఎమ్మెల్యే గాని ఈ గ్రామంలో సందర్శించిన దాఖలు లేదు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమయ్యారు ప్రజాప్రతినిధులు అత్యవసర పరిస్థితుల్లో గర్భిణ స్త్రీలకు 108.104. వాహనము కూడా రాని పరిస్థితి డోలిమతతో ప్రాణాపాస్థితిలో హాస్పిటల్ కి చేరుకునే దుస్థితి ఏర్పడుతుంది. భారీ వర్షం కురిస్తే బయట బాహ్య ప్రపంచంతో సంబంధం తెగిపోతుంది. ఎవరి శుభకార్యానికి కానీ చావుకార్యానికి గాని వెళ్లడానికి కూడా ఎటువంటి ఆస్కారము లేని పరిస్థితిలో గ్రామస్తులు దిక్కుతోచని దీనస్థితిలో ఉంటున్నారు అని శాంతకుమారి ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే ప్రజాప్రతినిధులు స్థానిక ఎమ్మెల్యే గారు ఎంపీ గారు జిల్లా కలెక్టర్ గారు ఐ.టి.డి.ఏ ప్రాజెక్టు అధికారి పాడేరు వారు మానవ దృక్పథంతో స్పందించి ఈ గ్రామానికి బ్రిడ్జి నిర్మాణం తక్షణమే చేపట్టాలని గ్రామస్తులు తరపున కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తున్నాము. లేనియెడల భారీ ఎత్తున ఆందోళన చేయడానికి సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాము

ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ మెంబర్ పి చిన్న స్వామి మండల అధ్యక్షుడు వేంగడ నీలకంఠం పెదబయలు మండల అధ్యక్షుడు కోర్ర కోమటి. అరకు వేలి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఇన్చార్జి జంపారంగి వెంకటబాబు కోర్ర వాసు కోర్ర గణపతి వంతల బాలరాజు కొర్ర వరహాలమ్మ వంతల బలబద్రుడు గ్రామస్తులు మహిళలు యువకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఇప్పుడు మార్చుకోండి, తరువాత అప్పగించండి 'కార్యక్రమం ప్రారంభించిన ఫ్లిప్కార్ట్ పాత స్మార్ట్‌ఫోన్ల కోసం అత్యుత్తమ విలువ మరియు సౌకర్యంను వినియోగదారులకు అందిస్తుంది

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సర్క్యులర్ ఆర్థిక వ్యవస్థను తీర్చిదిద్దాలనే ఫ్లిప్కార్ట్ గ్రూప్ యొక్క ప్రయత్నాలకు అనుగుణంగా ఉంటుంది. ఈ మార్పిడి చేసుకున్న ఫోన్లను యాంత్ర రీఫర్బిష్ చేయనుంది బెంగళూరు, ఏప్రిల్ 2023 భారతదేశంలో దేశీయంగా అభివృద్ధి చెందిన ఈ-కామర్స్ మార్కెట్ ప్రాంగణం, ఫ్లిప్కార్ట్ నేడు వినూత్నమైన 'ఇప్పుడు మార్చుకోండి, తరువాత అప్పగించండి. కార్యక్రమం' ప్రారంభించింది. దీని ద్వారా వినియోగదారులు అత్యుత్తమ మార్పిడి విలువను తమ పాత ఫోన్లపై పొందడంతో పాటుగా ఫ్లిప్ కార్ట్ పై నూతన ఫోన్ ను కొనుగోలు చేసిన తరువాత పాత ఫోన్ అప్పగించేందుకు 10 రోజుల సమయం కూడా పొందవచ్చు. ఈ కార్యక్రమం అత్యధిక స్మార్ట్‌ఫోన్ బ్రాండ్లు, మోడల్స్ మరియు దాదాపు అన్ని ధరల శ్రేణి వద్ద అందుబాటులో ఉంటుంది. వినియోగదారులు తమ స్మార్ట్‌ఫోన్ను ఎక్కడ కొనుగోలు చేసినప్పటికీ ఫ్లిప్కార్ట్‌పై నూతన ఫోన్ కొనుగోలు కోసం మార్చుకోవచ్చు. ఈ కార్యక్రమం ఫ్లిప్కార్ట్ తమ సేవలను అందిస్తున్న 15 వేలకు పైగా పిన్ కోడ్స్ వ్యాప్తంగా అందుబాటులో ఉంటుంది. నూతన ఫోన్ కొనుగోలు చేసిన 10 రోజుల తరువాత తమ పాత ఫోన్ మార్చుకునే సౌలభ్యాన్ని తమ వినియోగదారులకు అందిస్తున్న మొట్టమొదటి కార్యక్రమం ఫ్లిప్కార్ట్ యొక్క 'ఇప్పుడు మార్చుకోండి, తరువాత అప్పగించండి 'కార్యక్రమం.స్మార్ట్‌ఫోన్ల కోసం ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్లలను ఎంచుకోవడంలో కస్టమర్ భయాలు మరియు రోడ్ బ్లాక్ల గురించి విస్తృతమైన కస్టమర్ అంతర్దృష్టులపై రూపొందించింది చాలామంది వినియోగదారులకు అతిపెద్ద అవరోధంగా డాటాను సురక్షితంగా బదిలీ చేయడం అని ఫ్లిప్కార్ట్ గమనించింది. ఈ అవసరాలను సమర్థవంతంగా తీర్చేందుకు, వినియోగదారులకు తమ పాత ఫోన్ల నుంచి డాటాను కొత్త వాటికి బదిలీ చేయడానికి ఎటువంటి కొత్త చార్జీలు మరియు అసౌకర్యం కలిగించకుండా 10 రోజుల వ్యవధి ఇవ్వబడుతుంది. డోర్ స్టెప్ పికప్ సౌలభ్యం మాత్రమే కాకుండా వినియోగదారులు ఫ్లిప్కార్ట్ గిఫ్ట్ ఓచర్ రూపంలో లేదా వారి యుపీఐ ఐడీ/బ్యాంక్ ఖాతాలోకి నేరుగా బదిలీ చేసే అవకాశం ఎంచుకోవచ్చు. వినియోగదారులు ఎంచుకున్న చెల్లింపు అవకాశాలపై ఆధారపడి, ఈ చెల్లింపులను పాత ఫోన్ అందుకున్న 48 గంటలలో పూర్తి చేస్తారు.

## ఇంటర్ డిపార్ట్‌మెంటల్ స్పోర్ట్స్ మేళా



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వాల్టెయిర్ డివిజన్‌లోని ఇంటర్ డిపార్ట్‌మెంటల్ స్పోర్ట్స్ మేళా జోరుగా సాగుతోంది. నెల రోజుల ఐ డి ఎస్ ఎం-23 ఏప్రిల్ 14-2023 నుండి ప్రారంభమైంది. గత నాలుగు రోజులుగా వాల్టెయిర్ రైల్వే గ్రౌండ్స్‌లో వివిధ మ్యాచ్‌లు నిర్వహించారు. వాటిలో ఫుట్ బాల్ నాకౌట్ మ్యాచ్ లు నిర్వహించారు. ఎలక్ట్రికల్(టీఆర్‌డీ), ఆపరేటింగ్, సివిల్ ఇంజినీరింగ్, మెకానికల్ విభాగాలు సెమీఫైనల్ దశకు చేరుకున్నాయి. మొదటి సెమీఫైనల్‌లో ఆపరేటింగ్ జట్టు ఎలక్ట్రికల్ టి ఆర్ డీ, పై 3 పాయింట్లతో విజయం సాధించింది మరియు రెండవ సెమీఫైనల్‌లో మెకానికల్ సి అండ్ డబల్యు ఐదు పాయింట్ల తేడాతో సివిల్ ఇంజనీరింగ్‌తో జరిగిన మ్యాచ్‌లో విజయం సాధించింది. ఫైనల్ ఫుట్‌బాల్ మ్యాచ్ మంగళవారం వాల్టెయిర్ రైల్వే గ్రౌండ్స్‌లో జరిగింది. మ్యాచ్ గోల్ చేయడానికి ఒక గంట సమయం పట్టింది మరియు మెకానికల్ సి అండ్ డబ్ల్యు టైటిల్ గెలుచుకుంది. ఆపరేటింగ్ విభాగం రన్నరప్‌గా నిలిచింది. విజేత బృందాన్ని డీఆర్ఎం అభినందించారు.మెకానికల్ సి అండ్ డబ్ల్యు మెకానికల్ సి అండ్ డబ్ల్యు మధ్య జరిగిన నాకౌట్ క్రికెట్ మ్యాచ్‌లో 56 పరుగుల తేడాతో విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న మెకానికల్ 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 177 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన సిగ్నల్ అండ్ టెలికాం 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 121 పరుగులు చేసింది. ఈ కార్యక్రమంలో సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఏకే త్రిపాఠి, మరియు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

పంచాంగం

బుధవారం 19-04-2023
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం వసంత రుతువు
చైత్ర మాసం

| | |
|---|---|
| తిథి | : బ. చతుర్దశి ఉ. 10.01 |
| నక్షత్రం | : రేవతి రా. 12.40 |
| వర్జ్యం | : ప. 12.17 ల 01.48 |



సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607

## ప్రభుత్వ శాఖలలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలపై కలెక్టర్‌తో చర్చించిన ఏపీ టిడ్కో ఛైర్మన్



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): విశాఖ జిల్లా కలెక్టర్ తో టిడ్కో హౌసింగ్ ప్రాజెక్ట్ అమలు, గృహప్రవేశాలపై ప్రారంభోత్సవంగూర్చి చర్చ, వివిధ ప్రభుత్వ శాఖలలో అపరిష్కృతంగా వున్నటువంటి పలు సమస్యలపై చర్చించిన ఏ.పి.టిడ్కో ఛైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ అన్నారు.వారి పర్యటనలో భాగముగా నేడు విశాఖపట్నం కలెక్టరేట్ వారి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్.ఏ.మల్లికార్జున రావు ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారం ఏప్రియల్,మే.జూన్ నెలలో గృహ ప్రవేశాలు ప్రారంభోత్సవం చేయబోవు ప్రాంతాల గురుంచి మరియు అక్కడి లబ్ధిదారులకు అందజేయు ఇళ్ళ సంఖ్య గురుంచి మరియు ప్రస్తుతం జరుగుతున్నటువంటి నిర్మాణ పనులు వాటి పురోగతి అదేవిధంగా ఇంకనూ చేయవలసి ఉన్నటువంటి పనులను గురుంచి సవివరముగా ఇంజనీరింగ్ అధికారులతో కలిసి వారితో చర్చించడం జరిగింది. విధముగా దబ్బంద లో ఏ.పి.టిడ్కో ద్వారా నిర్మిస్తున్నటు వంటి ఇండ్లకు సంబంధించిన ప్రగతిని ఆ ప్రాంతములో ఇళ్ళు కేటాయింపు చేసినటువంటి లబ్ధిదారులకు వారి పేరిట ఇళ్ళ రిజిస్ట్రేషన్ చేసేందుకు ఆటంకంగా ఉన్నటువంటి దబ్బంద లే అవుట్ అప్రూవల్ లో ఉన్నటువంటి పలు సాంకేతిక సమస్యలను గురుంచి టిడ్కో ఇంజనీరింగ్ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్ళడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడ్కో సుపరెంటెండింగ్ ఇంజనీర్ డి.నరసింహమూర్తి , ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ సుధాకర్ డి ఈ ఈ రాజేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## అలయన్స్ క్లబ్స్ జిల్లా 106 గవర్నర్ గా అలై టివి. వర లక్ష్మి




కాకినాడ, (విశాఖ సమాచారమ్): అంతర్జాతీయ అలయన్స్ క్లబ్స్ జిల్లా 106 గవర్నర్ గా అలై. టివి. వరలక్ష్మి, కేబినెట్ కమిటి ప్రమాణ స్వీకారం అంతర్జాతీయ తక్షణ అధ్యక్షులు అలై.వివిఎం.రావు జరిపించారు.వివిఎం. రావుమాట్లాడుతూ ఢిల్లీలో మన అంతర్జాతీయ కార్యాలయం ఉందని, గ్రామాల్లో సైతం విస్తరించాలని కోరారు. డా చప్పిడి మాట్లాడుతూ స్నేహం ,సౌభ్రాతృత్వం,సేవ ఆశయాలుగా ముందుకు సాగాలని సూచించారు.బొమ్మూరు ఎస్.వి.రమణ రావు ఫంక్షన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో 2 నూతన క్లబ్స్ అధ్యక్ష, కార్యదర్శి,కోశాధికారి,సభ్యులు చేత అంతర్జాతీయ కమిటీ చైర్మన్ డా.చప్పిడి వెంకటేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేయించారు.ఆనందాలహరి అనే ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ సలహాదారు అలై.కందుల బుచ్చిరామ్ , డైరెక్టర్ రాజేశ్వర రావు,105 గవర్నర్ విద్యాసాగర్, అలై. పిఎస్ ఎన్. రెడ్డి,అలై.కొయ్యాని కుమారి,అలై. సరోజరావు,పూర్వ అంతర్జాతీయ అధ్యక్షులు కోడూరి రంగారావు,అంతర్జాతీయ జాయింట్ పీఆర్వో అలై. మాటూరు శిరీష,ఉప గవర్నర్ వనుం శ్రీనివాసరావు,భీమా,గ్రంధి లలిత అరవిందం,దుర్గ మహాలక్ష్మి,డిసిఎస్ లీలా,సుభద్ర,దిలీప్ కుమార్ సదనాని,పీఆర్వో రాకేష్,డిసిటి సతీష్ ఆర్.సి.పద్మ ,చెక్కా త్రినాథ్, గోపిరెడ్డి,ఉపేంద్ర అలై. శారద,తక్షణ గవర్నర్ అలై. ముని రెడ్డి అధిక సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు.

# విశాఖ సమాచారమ్

బుధవారం 19-04-2023


## అంబేద్కర్ గొప్పదనం

గాంధీ , పటేల్, నేతాజీ లాంటి తదితర నాయకులని ఎన్నో సార్లు అరెస్ట్ చేసిన అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం ఎన్నో ఉద్యమాలను నడిపిన అంబేద్కర్‌ని ఒక్కసారి కూడా అరెస్ట్ చేయ్యక పోవడానికి గల కారణాలేమిటి.

డా.బి.ఆర్. అంబేద్కర్ ను అరెస్టు చేయకపోవడానికి ప్రధాన కారణం తెలుసుకుందాం:

బాబాసాహెబ్ అంబేద్కర్ గారు బ్రిటన్ లో చదివిన విశ్వ విద్యాలయములో ఒక అసోసియేషన్ ఉండేది. దానిలో న్యాయశాస్త్రములో కోవిదులైన ఆ విశ్వ విద్యాలయం పూర్వ విద్యార్థులు ప్రపంచవ్యాప్తముగా మేధావులుగా గుర్తింపబడిన వారు మాత్రమే ఆ సంఘములో సభ్యులుగా వుండే వారు. అంబేద్కర్ గారికి అర్హతలు ఉండడంతో ఆయన అందులో సభ్యుడైనారు.

అందులో సభ్యులు కావాలనుకునే వారికి ప్రపంచములో అన్ని దేశాల రాజ్యాంగాల పట్ల పూర్తి అవగాహన ఉండాలన్నది కూడా ఒక నియమము..సామాన్య విద్యావంతులకు మాత్రం సభ్యత్వం ఉండేది కాదు, ఆ సంఘము లోని సభ్యులకు రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యములో ప్రత్యేకమైన గౌరవం, గుర్తింపు, అధరణ ఉండేవి.

వారు ఏ దేశము వారైనా బ్రిటిష్ ప్రభుత్వం వారికి ఎలాంటి అవమానము జరుగకుండా చూసేది. భారతదేశములో నివసిస్తున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు, ఆ విశ్వ విద్యాలయము సంఘ సభ్యుడైనందున ఆయనను పోలీసులు అరెస్ట్ చేయాలంటే వారు ముందుగా ఆ విశ్వ విద్యాలయం అనుమతిని తీసుకోవాల్సి ఉండేది.

భారతదేశములో కుళ్ళిపోయిన సాంఘీక వ్యవస్థను సంస్కరించడానికి, అంబేద్కర్ ఎన్నో ఉద్యమాలను చేపట్టారు.

ఒకసారి ఓ పోలీస్ అధికారి అంబేద్కర్‌ని అరెస్ట్ చేస్తామని బెదిరించాడు, అందుకు అంబేద్కర్ గారు చిన్నగా నవ్వి ఊరుకున్నాడు.

మరోసారి అదే పోలీస్ అధికారి అంబేద్కర్‌ని నిజము గానే అరెస్ట్ చేస్తున్నట్లు చెప్పాడు,

అది విన్న అంబేద్కర్ గారు "అరెస్ట్ వారెంట్ ఉందా?" అని అడిగాడు.

బ్రిటిష్ పోలీసు అధికారి అరెస్ట్ వారెంట్ టైప్ చేసి అనుమతి కొరకు పై అధికారులకు పంపాడు, అది చూసిన ప్రభుత్వం బ్రిటిష్ విశ్వ విద్యాలయం సంఘ సభ్యుడైన అంబేద్కర్ గారిని అరెస్ట్ చేయకూడదనే నియమం ఆ పోలీసు అధికారికి తెలియనందున అతనిని ఉద్యోగమునుండి సస్పెండ్ చేసింది.

పై విషయమై బ్రిటిష్ ప్రభుత్వానికి అంబేద్కర్ గారు ఉత్తరము రాస్తు "నన్ను అరెస్ట్ చేయడానికి ప్రయత్నించిన ఓ బ్రిటిష్ అధికారిని మాత్రమే మీరు సస్పెండ్ చేశారు, మరి ఆయనకు సహాకరించిన మిగతా అధికారుల సంగతేమిటి?" అని ప్రశ్నించారు, దాని ఫలితంగా అంబేద్కర్ గారిను అరెస్ట్ చేయడానికి సహాకరించిన మిగతా బ్రిటిష్ అధికారులందరిని సస్పెండ్ చేసింది అప్పటి బ్రిటిష్ ప్రభుత్వము...

అప్పటి బ్రిటిష్ విశ్వవిద్యాలయము లోని సంఘము లో భారతదేశము నుండి ఒకే ఒక సభ్యుడుండే వారు. అది మన "అంబేద్కర్ గారు"

బ్రిటీష్ ఇండియా కాలంలో గాంధీ & నెహ్రూ లు అప్పట్లో చదివింది బారిస్టర్ మాత్రమే..

అంటే గాంధీ, నెహ్రూ లు చదివింది న్యాయశాస్త్రంలో డిగ్రీ అన్నమాట కానీ..అంబేద్కర్. ఎల్.ఎల్.డి. చేసారు... ఇంత చదువు చదివిన వాళ్ళని అప్పుడు వెళ్ళమీద లెక్కపెట్టొచ్చు..అప్పట్లో అఖండ భారతావనిలో ఎల్.ఎల్.డి. చేసిన మొట్టమొదటి వ్యక్తి అంబేద్కర్.

ఎల్.ఎల్.డి. చేసి అన్ని దేశాల రాజ్యాంగాల మీద పూర్తి అవగాహన ఉన్నవాళ్లు బార్ ఎట్ లా అనే సంఘంలో సభ్యులుగా ఉంటారు.వీరిని ప్రపంచ మేధావులుగా గుర్తిస్తారు.ఈ ప్రపంచ మేధావులను అరెస్ట్ చేయరు.ఈ సంఘంలో అంటే Bar at Law లో అప్పట్లో మొత్తం 100 మందికి మాత్రమే సభ్యత్వం ఉండేది.వీళ్ళలో ప్రపంచ రాజ్యాంగాలని రాసే సత్తువ ఉన్న మొదటి ముగ్గురిలో అంబేద్కర్ అత్యంత ప్రావీణ్యం ఉన్న వ్యక్తి అని ప్రపంచ మేధావుల సంఘంపేర్కొన్నది.బ్రిటీష్ వాళ్ళు మన దేశం విడిచి వెళ్ళేటప్పుడు మాకు రాజ్యాంగాన్ని రాసి ఇవ్వండి అని గాంధీ బ్రిటిష్ వాళ్ళను అడిగితే. అప్పుడు వాళ్ళు అంబేద్కర్ యొక్క గొప్పతనం గాంధీ గారికి చెబితే అయన ఈ విషయాన్ని నెహ్రూ & పటేల్ కి చెప్పి, అందరూ కలసి అంబేద్కర్ గారిని రాజ్యాంగ రచనకు ఒప్పించారట... ఈరకంగా తన సత్తువ చూసి రాజ్యాంగాన్ని రాసే అవకాశం అంబేద్కర్‌కి వచ్చింది.

## డా.బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈస్ట్ కోస్ట్ రైల్వేలోని వాల్టెయిర్ డివిజన్ భారత రాజ్యాంగ పితామహుడు బాబా సాహెబ్ డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకుంది. డాక్టర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా డివిజనల్ రైల్వే మేనేజర్ శ్రీ అనుప్ సత్పతి నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా డిఆర్ఎం మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ భారతీయ న్యాయనిపుణుడు, ఆర్థికవేత్త, రాజకీయవేత్త మరియు సంఘ సంస్కర్త, అంటరాని (దళితుల) పట్ల సామాజిక వివక్షకు వ్యతిరేకంగా ఉద్యమించారు మరియు మహిళలు మరియు కార్మికుల హక్కులకు మద్దతుగా నిలిచారు ఏప్రిల్ 14, 1891న ఆయన జన్మించారు. భారత రాజ్యాంగ పితామహుడిగా. అతను భారతదేశానికి మొదటి న్యాయ మంత్రి.

DRM కార్యాలయ సముదాయంలో ADRM (ఇన్‌ఫ్రా) సుధీర్ కుమార్ గుప్తా, ADRM (ఆపరేషన్స్) శ్రీ మనోజ్ కుమార్ సాహూ, సీనియర్ డివిజనల్ పర్సనల్ అధికారి RNA పరిదా మరియు శాఖాధికారులు డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో సిబ్బంది కూడా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డాక్టర్ ఎన్.ఎ.డి. పాల్, డైరెక్టర్-యుజిసి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం, ఆంధ్రా విశ్వవిద్యాలయం భారత రాజ్యాంగ పితామహ నిర్మాణంపై ఉపన్యాసం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భారతీయ ప్రజలకు సమాజంలోని అత్యుత్తమ విలువలను అందించారని, వాటిని మనం ఎల్లప్పుడూ గౌరవించాలని, అనుసరించాలని అన్నారు.

DRM అనుప్ సత్పతి మాట్లాడుతూ బాబా సాహెబ్ సమాజానికి సమానత్వం మరియు ఇతర సాంఘిక దురాచారాల కోసం ఎలా పోరాడాలో నేర్పించడమే కాకుండా అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడే ధైర్యం కూడా కలిగి ఉన్నారని అన్నారు.

## బీ.ఆర్.ఎస్ కార్యకర్తలపై ఫిర్యాదు చేసిన బీజేపి నేత ములకలపల్లి ప్రకాష్



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** కూర్మన్నపాలెం దువ్వాడ పోలీసు స్టేషన్ లో బీజేపి ఎస్.సి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ములకలపల్లి ప్రకాష్ బీ.ఆర్. ఎస్ కార్యకర్తలపై పోలీసులకు ఫిర్యాదు చేసారు. ఈ సందర్బంగ ములకలపల్లి ప్రకాష్ మాట్లాడుతూ ఏప్రెల్ 14న డా. బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రాజ్యసభ ఎంపి జీవీఎల్ నరసింహారావు గారుతో కలసి మేమంతా కూర్మన్నపాలెం కూడలిలో గల ఆయన విగ్రహానికి పూల మాలలు వేసామని, అనంతరం బీఆర్.ఎస్ పార్టీకి సంబంధించిన గాదె. బాలాజీ లెక్కల శ్రీనివాస్ మరికొందరు వచ్చి దేశ ప్రదాని నరేంద్రమోదీ గారిపై ఎంపి రాజ్యసభ జీవీఎల్ నరసింహారావుపై అనుచిత వ్యాఖ్యలు అగౌరవపరిచే విధంగా మాట్లాడారని, బీజేపి కుక్కలని,చిల్లర గాల్లని , సన్నాసులని తిట్టి మా మనోభావాలు దెబ్బతినే విధంగా మాట్లాడారని అంతేకాకుండా ఎంపి రాజ్యసభ జీవీఎల్ నరసింహారావు కబర్దార్ నీ ఇంటికి వస్తానని బెదిరించారని వారిపై చట్టపర మైన చర్య తీసుకోవాలని ఫిర్యాదు చేసారు. ఉక్కు కర్మాగారాన్ని అడ్డం పెట్టుకొని ఆంధ్రాలో రాజకీయంగా లబ్ది పొందాలని సియం కేసిఆర్ చూస్తున్నా రని అన్నారు. తెలంగాణకి దళితుడుని సియం చేస్తానని చెప్పి ద్రోహం చేసిన కేసిఆర్ దళిత ద్రోహి అని మండిపడ్డారు. వీరితో పాటు నాయకులు గరికిన పైడిరాజు, నాగేశ్వరరావు, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన విజేఎఫ్ కమిటీ



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** శాంతియుత వాతావరణంలో వైజాగ్ జర్నలిస్టు ఫోరం ఎన్నికలు జరిగేలా జిల్లా యంత్రాంగం సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ మల్లికార్జునరావుకు వి.జె.ఎఫ్ కమిటీ విజ్ఞప్తి చేసింది. మంగళవారం వి.జె.ఎఫ్ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు సారధ్యంలో కార్యదర్శి దాడి రవికుమార్, ఉపాధ్యక్షులు ఆర్. నాగరాజు పట్నాయక్ లతో కూడిన జర్నలిస్టుల బృందం జిల్లా కలెక్టర్ ను కలిసింది. మెజార్టీ సభ్యుల కోరిక మేరకే సభ్యత్వ నమోదు ఎన్నికల నిర్వహణ కార్యక్రమం చేపడుతున్నామని ఈ సందర్భంగా గంట్ల శ్రీనుబాబు తెలిపారు.

గతంలో మాదిరిగా ఎన్నికల నిర్వహ ణను అడ్డుకోవాలని కొంతమంది ప్రయ త్నిస్తూ చేస్తున్న ఆరోపణలకు తమ ఆధ్వ ర్యంలో జరిగే ఎటువంటి విచారణకైన తాము సిద్ధమన్నారు. ఒకవేళ ఎన్నికల జరిగితే మళ్లీ తామే గెలుస్తామనే అక్కసుతో ఉద్దేశపూర్వకంగా కొందరు ఎలాగైనా ఎన్నికల నిర్వహణను అలాగే సభ్యత్వ నమోదు విషయంలో మెజార్టీ సభ్యుల అభిప్రాయానికి ప్రాధాన్యత ఇవ్వకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. ఎటువంటి వివాదాలకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియను ప్రజాస్వామ్య బద్ధంగా జరిగేలా తోడ్పడాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ మల్లికార్జునరావు స్పందిస్తూ ఈ వివాదంపై ఒక కమిటీని నియమిస్తున్నామని అలాగే ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు తగు చర్యలు చేపడతామని అన్నారు.

ఈ కార్యక్రమంలో వి.జె.ఎఫ్ కమిటీ సభ్యులు ఈరోతి ఈశ్వరరావు, ఎం.ఎస్. ఆర్.ప్రసాద్, గిరితో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## కౌగుంట గ్రామం లో రెండో వరి పంట



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** వైఎస్సార్ జలకల బోర్ల ద్వారా కవగుంట గ్రామంలో రెండో వరి పంట వేసుకో గలిగామని ఈ గ్రామానికి ఇదే మొట్టమొదటి చరిత్ర అని సర్పంచ్ దాసరి సూర్య కుమార్ వరహాలు తెలిపారు .ఈ సందర్భంగా వైయస్సార్ జలకళ లబ్ధిదారుడు కోన అప్పలకొండ ఆనందం వ్యక్తం చేస్తున్నాడు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వైఎస్సార్ జలకల పథకం ద్వారా చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ సహకారంతో మా గ్రామానికి ఐదు వ్యవసాయ బోర్లు మంజూరయ్యాయన్నారు . వాటిని గత ఏడాది గ్రామానికి చెందిన రైతులు సమాల వరహాలు దొర, వెచమ్ చిన నాగరాజు, వీపు అప్పారావు, పచ్చి కూర లక్ష్మి, కోన అప్పలకొండ అను ఐదుగురు రైతులకు రిగ్గు కొట్టడం జరిగింది. అయితే ప్రభుత్వం ఇంకను వారికి విద్యుత్తు ,మోటారు సౌకర్యం కల్పించవలసి ఉంది. .అయినప్పటికీ కోన అప్పలకొండ అనే రైతు అద్దెకు మోటార్ తెచ్చుకొని వైయస్సార్ జలకల బోరు ద్వారా నీటిని తోడుకొని రెండవ వరి పంటను వేసుకోవడం జరిగిందన్నారు. కాబట్టి రైతులందరకు విద్యుత్, మాటారు సౌకర్యం అధికార యంత్రాంగం కల్పించినట్లయితే రాష్ట్ర ముఖ్యమంత్రి ని గుండెల్లో పెట్టుకొని జీవితాంతం ఆయనకి రుణపడి ఉంటామని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కవగుంట గ్రామం మొత్తం మీద ఏ ఒక్కరు రెండో పంట వేసుకునే పరిస్థితి ఏ ఒక్కరికి లేదని ఈ వైయస్సార్ జలకళ పథకం ద్వారా వేసుకున్న బోరు ద్వారా మాత్రమే రెండో పంట పండించుకునే అవకాశం కలిగిందని అప్పలకొండ తెలిపారన్నరు. ఈ పథకం వ్యవసాయ రైతులకు ఎంతో మేలును కలిగిస్తుందన్నారు. అలాగే రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటుందన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఎంతో మంచి పదకం ప్రవేశపెట్టి మంచి ఫలితాలను సాధిస్తుందన్నారు. ఇటువంటి పథకాలు రైతులకు ఎంతో మేలును కలిగిస్తాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు కోణ అప్పల కొండ ,టెక్నికల్ అసిస్టెంట్ మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్ ఓ బి సి వెల్ఫేర్ కార్యవర్గం ఎన్నిక



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** విశాఖ పట్నం స్టీల్ ప్లాంట్ ఓ బి సి వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులకు , అభినందన సభ , నూతన కమిటీ సభ్యులను సన్మానించిన ఏపీ బీసీ చైతన్య సమితి మరియు ఏపీ బీసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సభ్యులు ,ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు , నన్ను సన్మానించడం జరిగింది, ఓబీసీ ఎలక్షన్లో నాకు ఓటేసి నన్ను ఓ బి సి ఆర్గనైజింగ్ సెక్రటరీగా గెలిపించిన ఉక్కు ఉద్యోగులకు ధన్యవాదాలకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కార్మికులు యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎం సిపిఐ ప్రచార భేరి గోడ పత్రికను అవిష్కరణ



**అరకు లోయ, (విశాఖ సమాచారమ్):** సీపీఎం మండల కార్యదర్శి సోమెల నాగులు టోకూరు సర్పంచ్ కిల్లో మోస్య ఆదోర్యంలో ఏప్రిల్ 14 నుంచి 30 వరకు మతోన్మాదం బీజేపీ ని ఓడిదాం దేశాన్ని రక్షిచుకుందాం అన్ని నినాదంతో ఉన్న ప్రచార భేరి గోడ పత్రికను అవిష్కరణ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 25 అరకువేలీ లో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు జన్ని సుబ్బారావు గెమ్మెల దేవన్న గెమ్మెల లక్ష్మణరావు తామల చిన్నయ్య సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధితునికి 2 లక్షల 50 వేలు పీఎం చెక్కు అందజేసిన అనకాపల్లి ఎంపీ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక 83వ వార్డు లో నివాసం ఉంటున్న జక్కుల కృష్ణ- ధనలక్ష్మి దంపతుల కుమారుడు జక్కుల కార్తికేయ (17) దురదృష్టవశాత్తు బ్లడ్ క్యాన్సర్ బారినపడిన నేపథ్యంలో వైద్య నిపుణుల ఆదేశాల ప్రకారం వెల్లూరు క్యాన్సర్ హాస్పిటల్ నందు ట్రీట్మెంట్ కోసం రిఫర్ చేయడం జరిగింది . చికిత్స నిమిత్తము సుమారు 5 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని సహాయం కోసం ఆ బాలుడు తల్లిదండ్రులు గౌరవ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ సత్యవతమ్మ ని కోరడం జరిగింది , వెను వెంటనే స్పందించిన ఎంపీ , పీఎం రిలీఫ్ ఫండ్ కోసం సిఫార్సు చేసి తద్వారా మంజూరైన 2,50,000 రూపాయల పీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును కార్తికేయ కు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో అందించడం జరిగినది. తమ కుమారుని చికిత్స కోసం స్పందించి త్వరితగతిన పిఎం రిలీఫ్ ఫండ్ ను మంజూరు చేసినందుకుగాను ఎంపీ సత్యవతి కి వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## ఎలక్షన్ ముందు ఇచ్చిన హామీలను మార్చాలి



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** కార్మికుల సమస్యలు పరిష్కారంలో తీవ్ర జాప్యం జరుగుతుందని ఇంటర్ అధ్యక్షుడు నీరుకొండ రామచంద్రరావు అన్నారు. ప్లాంట్ లో మంగళవారం జరి గిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేతన సవరణ విషయమై గత, ప్రస్తుత గుర్తింపు యూనియన్లు కార్మికులను మభ్య పెడుతున్నాయన్నారు. నూతన వేతనాల కోసం కార్మిక వర్గం ఆరేళ్లకు పైగా ఎదురు చూస్తుందన్నారు. సమస్య లను యాజమన్యాం దృష్టికి తీసుకెళ్లినప్పటికి పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత గుర్తింపు యూనియన్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామి లను నేరవేర్చటంలో విఫలమైందన్నారు. కార్యక్రమంలో నాయకులు కారు. రమణ, ఎస్ఏ.నాయుడు, కొమ్ము ప్రసాద్, మొల్లి ఈశ్వరరావు, సీహెచ్. సుదర్శన్ రావు, డి.మోహన్, మంత్రి గోపినారాయణ, ఎన్.వెంకటేశ్వరరావు, ఆర్.జగదీష్కు మార్, పీవీ. నగేష్, గంగవరం గోపి పాల్గొన్నారు.

# ఇసుకలోంచి బయటపడిన ఓ పాప కాలు

వారిద్దరూ భార్యాభర్తలు. వారికో బిడ్డ. ఊరుకాని ఊరులో నివాసం ఉంటున్నారు. రాత్రి ముగ్గురూ కలిసి ఒకే దగ్గర నిద్రించారు. ఉదయం లేచి చూసేసరికి బిడ్డ కనిపించ లేదు. చుట్టు ప్రక్కల అంతా వెతికారు. ఎక్కడా కనిపించలేదు. ఓ వైపు తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తుంటే.. ఇంకోవైపు పోలీసులు కీలక సమాచారాన్ని సేకరించారు. పిల్లలు.. తల్లిదండ్రులకు దేవుడిచ్చే బహుమానం. ఏ స్త్రీకైనా జీవితంలో సంతోషం కలిగించేది ఏదైనా ఉందంటే అది మాతృత్వమే. నవమాసాలు మోసి కనడమంటే మరో జన్మ ఎత్తడమే. అంత గొప్పది మాతృత్వమంటే.

తమిళనాడులోని చెన్నై కొరటూరులో కుమరేశన్ (32) అనే యువకుడు పుదువాయ్‌లో రోడ్డు పక్కన నివసిస్తున్నాడు. ఇతనికి రాజేశ్వరితో వివాహం కాగా వీరికి నలుగురు కుమారులు ఉన్నారు. ఇలా ఉండగా ఇతడు.. సంగీత (24) అనే మరో యువతిని రెండో పెళ్లి చేసుకున్నాడు. దీంతో ఈ దంపతులిద్దరూ పుదుచ్చేరికి మకాం మార్చి అక్కడ నివాసం ఉంటున్నారు. సంగీత కూడా 29 రోజుల కిందట ఓ పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. అయితే శనివారం రాత్రి కుమరేశన్, సంగీత ఇద్దరూ పాపతో కలిసి పడుకున్నారు. ఆదివారం ఉదయం లేచి చూసేసరికి చిన్నారి కనిపించలేదు. దీంతో సమీపంలో వెతకడం ప్రారంభించారు. ఈ క్రమంలో పుదుకుప్పం బీచ్ ఇసుకలో పాతిపెట్టిన ఓ చిన్నారి పాదం బయటకు కనిపించింది. కిరుమామ్ బాక్కం పోలీసులు చిన్నారి మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని విచారణ చేపట్టారు. కుమరేశన్, సంగీత దంపతులకు చూపించగా తమ బిడ్డేనని బోరున విలపించారు. తమ మామే కిడ్నాప్ చేసి హత్య చేసి ఉండొచ్చేమోనని కుమరేశన్ అనుమానం వ్యక్తం చేశాడు.

కానీ పోలీసులకు మాత్రం సంగీతపై అనుమానం వచ్చి లోతుగా విచారించగా అసలు నిజాన్ని ఒప్పుకుంది. బిడ్డను తానే చంపినట్లు నేరాన్ని అంగీకరించింది. భర్త అనుమానించి ప్రతి రోజూ చిత్ర హింసలకు గురిచేస్తున్నాడని.. బిడ్డ తనకే పుట్టిందా? లేదా? అంటూ ఘర్షణ పెట్టుకున్నాడని తెలిపింది. ఇంకోవైపు నెలలు నిండకుండా బిడ్డ పుట్టడంతో అనారోగ్య కారణాలతో పెంచడం కష్టమైందని.. మరోవైపు భర్తతో కూడా సమస్యలు రావడంతో చిన్నారిని తానే చంపి ఇసుకలో పాతిపెట్టినట్లు ఆమె నేరాన్ని అంగీకరించింది.

# ప్రకృతి వ్యవసాయ ఖరీఫ్ ప్రణాళికపై అవగాహన సదస్సు



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం మన్యం జిల్లా ప్రకృతి వ్యవసాయ కార్యక్రమంలో జిల్లా ప్రబంధకులు పి. షణ్ముఖరాజు ఆధ్వర్యంలో ఖరీఫ్ ప్రణాళిక సదస్సు జరిగింది. ప్రబంధకులు మాట్లాడుతూ ఈ ఖరీఫ్ ప్రణాలికను ర్యాలీలు, దండోరా, మహిళా సంఘాల ద్వారా రైతులకు అవగాహన కల్పించాలని, అదేవిధంగా ప్రతి ఒక్క తనకు ఉన్న విస్తీర్ణంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించిన రైతులు వివరాలు స్వయం సహాయక సంఘాల వారీగా, పంటల వారీగా సర్వే చేయాలని, నవధాన్య విత్తనాలు సేకరణ మరియు పంపిణీ చేయాలని చెప్పారు.యం ఎ ఓ తిరుపతి రావు బీజామృతం, జీవామృతం, అచ్ఛధన, వాపసు ఈ నాలుగు అంశాలు పాటిస్తే ప్రకృతి వ్యవసాయం సులువుగా చెయ్యొచ్చు. జిల్లా సహాయ ప్రబంధకులు ఎన్. ధనంజయ రావు ఖరీఫ్ సాగుకి ముందుగా ఘనజీవామృతం, పిఎండిఎస్ విత్తనాలు ప్రకృతి వ్యవసాయానికి ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్ దేవిప్రసాద్, ఎమ్ టిలు, డివిజన్ ఇంచార్జిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈవీఎం, వీవీప్యాట్ గోదామును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** కాకినాడ కలెక్టరేట్ వద్ద ఉన్న ఈవీఎం, వీవీప్యాట్ గోదామును మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా..రెవెన్యూ, ఎన్నికల, అగ్నిమాపక శాఖల అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కృతికా శుక్లా మాట్లాడుతూ ఈవీఎం (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల) భద్రతకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ప్రతి నెల ఈవీఎం, వీవీ ప్యాట్ గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి, సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు వెల్లడించారు.



అదేవిధంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని కలెక్టరు వివరించారు. కార్యక్రమంలో కాకినాడ ఆర్డీవో బీవి రమణ, జిల్లా అగ్ని మాపక శాఖ అధికారి ఎన్. సురేంద్ర ఆనంద్, కాకినాడ పట్టణం తహసీల్దార్ సీతాపతి రావు, కాకినాడ పట్టణ ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ సీహెచ్.లక్ష్మి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రుల్లో ప్రసవాలు జరగాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ఆసుపత్రుల్లో ప్రసవాలు జరగాలని, వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి.విష్ణు చరణ్ అన్నారు. వైద్య ఆరోగ్య శాఖ కార్యక్రమాలపై ఐటిడిఎ గిరిమిత్ర సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో ప్రాజెక్టు అధికారి మంగళ వారం సమీక్షించారు. గర్భిణీల వివరాలు పక్కాగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ప్రసవ తేదీలను ముందుగానే గుర్తించి గర్భిణీల వసతి గృహాల్లో చేర్చాలని అచ్చట అన్ని వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మంచి సేవలు అందించాలని ఆయన ఆదేశించారు. తద్వారా హై రిస్క్ సమస్య తలెత్తే అవకాశాలు ఉండవని ఆయన అన్నారు. రక్త హీనత పరీక్షలు అందరికీ నిర్వహించి తగిన అవగాహన కల్పించాలని ఆయన పేర్కొన్నారు. సంపూర్ణ పోషణ కిట్లు విధిగా అందాలని వాటిపై స్పష్టమైన పర్యవేక్షణ ఉండాలని ఆయన తెలిపారు. తల్లి పిల్లల ఆధార్ రిజిస్ట్రేషన్, ఇతర వివరాలను సంబంధిత పోర్టల్ లో విధిగా నమోదు చేయాలని ఆయన ఆదేశించారు. ఇమ్మ్యునైజేషన్ ప్రతి ఒక్కరికీ జరగాలని ఆయన స్పష్టం చేశారు. ఇమ్మ్యునైజేషన్ చేయడంలో ఎటువంటి అలసత్వం ఉండరాదని ఆయన పేర్కొన్నారు. సంక్రామిత, అసంక్రమిత వ్యాధుల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించి జీవన విధానంలో చిన్న మార్పులు వలన అనేక వ్యాధులకు దూరంగా ఉండవచ్చని తెలియజేయాలని ఆయన చెప్పారు. మలేరియా, డెంగ్యూ తదితర వ్యాధుల పట్ల అప్రమత్తం చేయాలని సూచించారు. స్ప్రేయింగ్ కార్యక్రమం పక్కాగా జరగాలని ఆయన ఆదేశించారు. ఫీడర్ అంబులెన్సులు, 104, 108, 102 వాహనాల అందుబాటు, సేవలు సంతృప్తికరంగా ఉండాలని ప్రాజెక్టు అధికారి అన్నారు. వైద్యులు, సిబ్బంది అందరూ విధిగా బయో మెట్రిక్ హాజరు వేయాలని, నివేదికలు సమర్పించాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. బగాది జగన్నాథ రావు, జిల్లా ఇమ్మ్యునైజేషన్ అధికారి టి. జగన్మోహన రావు, ఆర్.బి.ఎస్.కె ప్రాజెక్టు అధికారి డా.ధవళ భాస్కరరావు, ఇన్ ఛార్జ్ డెప్యూటీ డి.ఎం.హెచ్.ఓ డా. డి.వి.రమణ, ప్రోగ్రాం అధికారి డా. వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 10వ వార్డు లో మా నమ్మకం నువ్వే జగన్



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీ ఎంసీ పదో వార్డు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని వార్డు వైసిపి ఇంచార్జ్ జగ్గు పిల్ల అప్పలరాజు ఆధ్వర్యంలో విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త వి ఎం ఆర్ డి ఏ చైర్పర్సన్ అక్కరమాని విజయనిర్మల వెంకట్రావు ఆదేశాల మేరకు 33వ సచివాలయం కన్వీనర్ మొల్లి వెంకటరమణ సచివాలయ వాలంటీర్స్ గృహ సారథుల సహకారముతో మంగళవారం తోటగరువు లో కొన్ని కుటుంబాలను కలసి అభిప్రాయాలను సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు వైసీపీ ఇన్చార్జ్ జగ్గుపిల్లి అప్పలరాజు పాల్గొన్నారు.

# ఉపవాస దీక్షలు ద్వారా సహనం, క్రమశిక్షణ, త్యాగ గుణం, దాన గుణం వంటివి అలవడతాయి



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** పవిత్ర రంజాన్ మాసంలో భక్తి శ్రద్ధలతో ఆచరించే ఉపవాస దీక్షలు ద్వారా సహనం, క్రమశిక్షణ, త్యాగ గుణం, దాన గుణం వంటివి అలవడతాయని.. జిల్లాలో ఉన్న ఉర్దూ పాఠశాలలను నాడు నేడు కింద అభివృద్ధి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా పేర్కొన్నారు.

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని సోమవారం సాయంత్రం కాకినాడ మెయిన్‌రోడ్‌లోని దీ కన్వెన్షన్ హాల్‌లో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో కాకినాడ జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, ఎస్పీ ఎస్.సతీష్ కుమార్, కాకినాడ అర్బన్, గ్రామీణ శాసన సభ్యులు ద్వారంపూడి చంద్రశేఖర రెడ్డి, కురసాల కన్నబాబు, అదనపు ఎస్పీ పీ.శ్రీనివాసు, కుడా ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళా దీప్తి,

కాకినాడ మాజీ మేయర్ సుంకర శివ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం సంప్రదాయాల్లో భాగమైన ఇఫ్తార్ విందుకు హాజరైన ముస్లిం సోదరులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. రంజాన్ మాసంలో సాంప్రదాయ ఆచారాలను పాటించడం వల్ల త్యాగం, క్రమశిక్షణ వంటి గొప్ప గుణాలు అలవడతాయని అదేవిధంగా సహనం, దానగుణం, వినయ విధేయతలు, ఐక్యత ఆత్మవిశ్వాసం..ఇలా ఎన్నో మంచి గుణాలు రంజాన్ మాసం ఆచార వ్యవహారాల ద్వారా మనిషిలో పెంపొందుతాయని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న ఉర్దూ పాఠశాలలను నాడు నేడు కింద అభివృద్ధి చేస్తున్నామని మైనారిటీలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను, విధానాలను అమలు చేస్తుందని..వాటినన్నిటిని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని కలెక్టర్ సూచించారు. రంజాన్ మాసం సందర్భంగా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్..ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

- కాకినాడ అర్బన్ శాసనసభ్యులు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ రంజాన్ మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తోందని..కాకినాడ పట్టణంలో మసీదులకు అవసరమైన అన్ని మౌలిక సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ముస్లింల సంక్షేమం కోసం తండ్రి అడుగుజాడల్లోనే నడుస్తూ కృషిచేస్తున్నట్లు తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు.


-కాకినాడ గ్రామీణ నియోజకవర్గం శాసనసభ్యులు కురసాల కన్నబాబు మాట్లాడుతూ రంజాన్ మాసంలో ఎంతో భక్తి శ్రద్ధలతో ఉపవాసం ఆచరించే ముస్లిం సోదరులందరికీ శుభాకాంక్షలు తెలియజేసారు. రంజాన్ పండుగ సోదరభావానికి, ఐక్యతకు నిదర్శనంగా నిలుస్తుందన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి తరహాలోనే ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మైనారిటీలు ముఖ్యంగా ముస్లింల సంక్షేమానికి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి షేక్ ఇమ్రాన్, మైనారిటీ కార్పొరేషన్ ఈడీ ఎం.సునీల్ కుమార్, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ అబ్దుల్ బషీరుద్దీన్, ముస్లిం మత పెద్దలు, కార్పొరేటర్లు, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చెత్త కుప్పలో దొరికిన చిన్నారికి సగం ఆస్తి

చెత్త కుప్పలో దొరికిన శిశువును అక్కున చేర్చుకోవడమే కాక, తన సగం ఆస్తిని రాసిచ్చేందుకు పెద్ద మనసుతో ముందుకొచ్చింది ఓ మహిళ. ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన ఆ మహిళ పేరు లత.చెత్త కుప్పలో దొరికిన శిశువును అక్కున చేర్చుకోవడమే కాక, తన సగం ఆస్తిని రాసిచ్చేందుకు పెద్ద మనసుతో ముందుకొచ్చింది ఓ మహిళ. ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన ఆ మహిళ పేరు లత. అలీగఢ్ జిల్లా స్వర్ణ జయంతి నగర్‌లో నివసించే ఆమె సోమవారం ఉదయం పాల కోసం రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తోంది. ఈ క్రమంలో ఓ చెత్త కుప్పలో నుంచి చిన్నారి ఏడుస్తున్నట్లుగా శబ్దాలు వినిపించాయి. దగ్గరకు వెళ్లి చూడగా ఓ నవజాత శిశువు కనిపించింది.

దీంతో వెంటనే బిడ్డను చేతుల్లోకి తీసుకొని చుట్టుపక్కల వారందరినీ ఆరా తీసింది. ఎవరి బిడ్డో తెలియదని వారు చెప్పడంతో ఆ పసిగుడ్డును తన ఇంటికి తీసుకెళ్లింది.

చిన్నారికి స్నానం చేయించి పాలు పట్టింది. బిడ్డను దత్తత తీసుకొని, తన పేరు మీద ఉన్న ఆస్తిలో సగ భాగాన్ని ఇప్పుడే పాప పేరు మీద రాస్తానని లత ముందుకొచ్చింది. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్థులు లత పెద్ద మనసును అభినందించారు. చిన్నారి విషయం పోలీసులకు తెలియడంతో వారు చైల్డ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇచ్చారు.



# ప్రభుత్వ కార్యాలయాల్లో ఇ-ఆఫీసు విధానం తప్పనిసరిగాఅమలు చేయాలి



విజయనగరం: జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఇ-ఆఫీసు విధానం తప్పనిసరిగా అమలు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు ఆదేశించారు. మంగళవారం కలక్టరేటు ఆడిటోరియంలో జిల్లా అధికారులు, ఉద్యోగులకు జరిగిన ఇ-ఆఫీసు ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలక్టరు వారి ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో అన్ని ఉత్తర ప్రత్యుత్తరాలు ఇ-ఆఫీసు విధానం ద్వారానే జరగాలని తెలిపారు. రిజిస్ట్రేషను చేసుకోని కార్యాలయపు అధికారులు ఇ-ఆఫీసు అమలుకు తక్షణమే రిజిస్ట్రేషను చేసుకోవాలని ఆదేశించారు. ఇ-ఆఫీసు విధానం అమలులో ఏమైనా సందేహాలు ఉంటే ఎన్.ఐ.సి. అధికారులను సంప్రదించాలన్నారు. పవర్ పాయింట్ ప్రజేంటేషను ద్వారా ఇ-ఆఫీసు నిర్వహణ, ఫైలు అపలోడింగు, ఇ-ఆఫిసు విధానంలో ఫైల్స్ పంపే విధానం, జిల్లా అధికారులు ఇ-ఆఫీసు రిజిస్ట్రేషన్ చేసుకొనే విదానం తదితర విషయాలను కులకషంగా జిల్లా ఎన్.ఐ.సి. అధికారి శ్రీ ఎస్.నరేంద్ర, వారి సిబ్బంది వివరించారు.

ఈ శిక్షణా కార్యక్రమంలో డిప్యూటి కలెక్టర్లు బి.సుదర్శన దొర, పద్మలీల, మెప్మా పిడి ఆర్.సుధాకర్, జిల్లా అధికారులు, ఎన్.ఐ.సి. అధికారి బాల సుబ్రమణ్యం, బాలు, అధికారులు, ఉద్యోగులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# నత్త నడకన సాగుతున్న ఆధునీకరణ పనులు



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పనులను పరిశీలన చేస్తున్న తోటపల్లి కాలువల ఆధీకరణ పనుల సాధన సమితి ప్రతినిధి బృందం.ఎన్నో పోరాటాలు ఫలితంగా సాధించుకున్న ఆధునీకరణ పనులు చేపట్టడంలో పాలకవర్గాలకు చిత్తశుద్ధి లేకపోవడమే కారణమని జరుగుతున్న తోటపల్లి కాలుల ఆధునీకరణ పనులు లో నాణ్యత ప్రమాణాలు పాటించాల్సిన అవసరం ఉందని, ప్రధానంగా జల వనరుల శాఖ అధికారుల పర్యవేక్షణతో పనులు జరపాలని సాధన సమితి ప్రతినిధి బృందం.పార్వతీపురం మన్యం జిల్లా వీరఘట్టం మండలం కత్తులు కవిటి గ్రామ వద్ద జరుగుతున్న తోటపల్లి కాలువ పనులను సాధన సమితి అధ్యక్షులు చేబోదుల లక్ష్మీనారాయణ, బుడితి అప్పలనాయుడు ఆధ్వర్యంలో పరిశీలన చేయడం జరిగింది. ఈ సందర్భంగా జరుగుతున్న పనుల్లో లోపాలను గుర్తించం వాటిని సరి చేయడానికి జల వనరుల శాఖ అధికారుల పర్యవేక్షణ ఎంతైనా అవసరం అని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ఆధునీకరణ పనులకు కావలసిన నిధులు విడుదల చేసి జరిగిన పనులకు బిల్లును చెల్లించినట్లయితే గుత్తేదారుపై ఒత్తిడి చేయవచ్చని వారు అభిప్రాయపడ్డారు.

ఆధునీకరణ పనులు చేపడతామని పేరుతో నవంబర్లో నీరు నిలుపుదలు చేసి సుమారు నాలుగు నెలలు పాటు పనులు ఊసే ఎత్తకుండా, ఖరీఫ్ సీజన్ ముందు తూతూ మంత్రంగా పనులు చేపట్టి సకాలంలో పూర్తి కావాల్సిన ఆధునీకరణ పనులు చేయలేకపోవడమే కాకుండా ఖరీఫ్ సీజన్లో సాగునీటి విడుదలపై ప్రభావం చూపడం జరుగుతుందన్నారు. సాగునీరు అందక రైతులు ఇబ్బందులు పడే పరిస్థితి పునరావృతం కాకుండా తగు చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

రైతు సంఘం నాయకులు రేగులపాడు గ్రామ మాజీ సర్పంచ్ గేదెల గజేంద్ర నాయుడు,పామోటి వైకుంఠ రావు మాట్లాడుతూ పనులలో ఇసుక పాలు పెరుగుతుందని ఇటువంటి చర్యల వల్ల దీర్ఘకాలికంగా ఉండాల్సిన కట్టడాలుకు నష్టం జరిగే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ కాలువ పరిశీలన కార్యక్రమంలో రౌతు కృష్ణ నాయుడు,రౌతు తాతబాబు, (కె. కమిటీ)చిరంజీవి,వి గణేష్ (రేగులపాడు),తులసి (ఎం రాజ పురం) తదితరులు పాల్గొన్నారు.

# మార్గదర్శికి సుప్రీంకోర్టు షాక్ ?




ఏపీలో మార్గదర్శి చిట్స్ అక్రమాలకు సంబంధించి వైసీపీ ప్రభుత్వం సీఐడీ సాయంతో సాగిస్తున్న దర్యాప్తు ఓ కొలిక్కి వస్తున్న తరుణంలో ఇప్పటికే సుప్రీంకోర్టులో దాఖలైన కేసు ఇవాళ కీలక మలుపు తిరిగింది. మార్గదర్శిపై సుప్రీంకోర్టులో పిటిషన్ వేసి పోరాడుతున్న మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ దీనికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. దీంతో ఈ వ్యవహారం ఉత్కంఠ రేపుతోంది

మార్గదర్శిలో డిపాజిట్ల వివరాలు బయట పెట్టాలని సుప్రీంకోర్టు ఆదేశించిందని కాంగ్రెస్ మాజీ ఉండవల్లి అరుణ్ కుమార్ వెల్లడించారు. మార్గదర్శిపై 17 ఏళ్ల న్యాయపోరాటంలో కీలక మలుపు ఇది అన్నారు. కొన్నేళ్లుగా వివరాలు బయట పెట్టకుండా ఎందుకు దాస్తున్నారని సుప్రింకోర్టు ప్రశ్నించిందన్నారు. రూ.2,600 కోట్ల డిపాజిట్లు ఎక్కడ నుంచి వచ్చాయి..?డిపాజిట్లను ఎంత మందికి తిరిగి చెల్లించారు..? చెక్కుల రూపంలో ఇచ్చారా..? మరో రూపంలో ఇచ్చారా..? డిపాజిటర్ల వివరాలను కోర్టుకు అందజేయాలని ఉండవల్లి డిమాండ్ చేశారు.

మార్గదర్శి చిట్స్ కు సంబంధించిన వ్యవహారాల్లో ఒక చోట ఉమ్మడి హిందూ కుటుంబం అని, మరో చోట ప్రొప్రైటరీ అని ఎందుకు రాశారని ఉండవల్లి అరుణ్ ప్రశ్నించారు. ఈ విషయాలన్నింటికీ సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.మార్గదర్శి చిట్స్ పై వైసీపీ సర్కార్ సాగిస్తున్న దర్యాప్తును ఇప్పటికే స్వాగతిస్తున్న ఉండవల్లి.. ఈ కేసులో డిపాజిటర్లకు న్యాయం జరగాలనేదే తన ఉద్దేశమని కూడా పదే పదే చెప్తున్నారు.

## ప్రైవేటు బ్యాంకుల్లో 60 ఉద్యోగాల భర్తీకి 20న జాబ్ మేళా

విజయనగరం: ప్రైవేటు రంగంలోని హెచ్.డి.ఎఫ్.సి. - లైఫ్ బ్యాంకింగ్ సంస్థలో 60 ఉద్యోగాల భర్తీకోసం ఈనెల 20న జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్టు జిల్లా ఉపాధి అధికారి డి.అరుణ తెలిపారు. ఈ జాబ్ మేళాలో హెచ్.డి.ఎఫ్.సి.-లైఫ్ లో 10 బిజినెస్ డెవలప్‌మెంట్ మేనేజర్‌లు, 50 ఫైనాన్స్ కన్సల్టెంట్ పోస్టులను భర్తీ చేయనున్నట్టు పేర్కొన్నారు. బిజినెస్ డెవలప్ మెంట్ మేనేజర్ పోస్టులకు డిగ్రీ విద్యార్హత కలిగి, అభ్యర్థుల వయస్సు 23 - 25 సంవత్సరాల మధ్య వుండాలని, సేల్స్‌లో రెండేళ్ల అనుభవం కలిగి వుండాలని పేర్కొన్నారు. స్త్రీ, పురుష అభ్యర్థులెవరైనా ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జీతం 23 నుంచి 25 వేల మధ్య వుంటుందన్నారు.

ఫైనాన్స్ కన్సల్టెంట్ పోస్టులు 50 ఖాళీలు వున్నాయని, అభ్యర్థులు పదో తరగతి లేదా ఇంటర్ లేదా డిగ్రీ అర్హత కలిగి వుండాలన్నారు. అభ్యర్థుల వయస్సు 23 నుంచి 65 సంవత్సరాల మధ్య వుండాలని తెలిపారు. జీతం 15 నుంచి 40 వేల మధ్య వుంటుందన్నారు. స్త్రీ పురుష అభ్యర్థులు ఎవరైనా ఈ ఉద్యోగాలకు అర్హులేనని పేర్కొన్నారు. ఏప్రిల్ 20న ఉదయం 10 గంటల నుంచి జిల్లా ఉపాధి కార్యాలయంలో జరుగుతాయని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటా, ఒరిజినల్ సర్టిఫికెట్లతో జాబ్ మేళాకు హాజరు కావాలని కోరారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో 6 వ రోజు ఉచిత మజ్జిగ పంపిణీ



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం మన్యం జిల్లా, పార్వతీపురం, నెయ్యిల వీధి నివాసి, యోగా గురువుగారు జామి మురళీదర రావు ఆధ్వర్యంలో గాయత్రి రెడీ మేడ్ షాప్ వద్ద నిర్వహిస్తున్న చలివేంద్రంలో ఉచిత మజ్జిగ ను ఎండతో బాధపడుతూ రోడ్డు మీద వెళ్తున్న బాటసారులకు, వృద్ధులకు చిన్నారులకు మజ్జిగ మరియు మంచినీళ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మేనేజింగ్ కమిటీ సభ్యులు బోటు రామకృష్ణ , నందిగాన ముని సాయి పాల్గొన్నారు.ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ మంచుపల్లి శ్రీరాములు మాట్లాడుతూ మండు వేసవిలో తీవ్ర ఉష్ణోగ్రత సమయంలో వృద్ధులు, చిన్నారులు ఎక్కువగా తిరగరాదని. బయటికి వెళ్ళవలసి వస్తే గొడుగులు, టోపీ ధరించాలని. ఎక్కువగా నీళ్లు, పళ్ళు రసాలు, మజ్జిగ తీసుకోవాలని మరియు ఎండ వలన ఇబ్బంది పడుతున్న బాటసారులకు ఉచిత మజ్జిగ అందజేసిన జామి మురళి దర రావు కి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

# అప్రమత్తంగా ఉండండి ప్రమాదాలను అరికట్టండి




శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్): అప్రమంతంగా ఉండండి ప్రమాదాలను అరికట్టండి అని అగ్నిమాపక కార్యాలయం అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ ఎం వరప్రసాద్ అన్నారు. రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్సవాల భాగంగా ఐదవ రోజైన మంగళవారం ఎనభై అడుగుల రోడ్డులో గల పెట్రోల్ బంకు వద్ద జిల్లా అగ్ని మాపక అధికారి వీరభద్రరావు ఆదేశాలాననుసరించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అగ్నిమాపక సిబ్బంది ఆపద కాలంలో అత్యవసర పరిస్థితుల్లో అగ్ని ప్రమాదాలు సంభవించి నప్పుడు ఏ విధంగా ప్రతిస్పందించాలి, నివారణ చర్యలు తీసుకునేందుకు తగిన సలహాలు సూచనలు డెమో అందించారు. అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ ఎం.వరప్రసాద రావు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు విద్యుత్ పరికరాలు వినియోగించినప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. చిన్న చిన్న ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై సూచనలు అందజేశారు. అలాగే పాఠశాల యాజమాన్యం నిబంధనలకు లోబడి కావలసిన అగ్నిమాపక యంత్రాలను ఏర్పాటు చేయుడమేకాకుండా ఎప్పటికప్పుడు వాటికి మెంటేనేన్స్ చేయాలని అన్నారు హాస్పిటల్స్ స్కూల్స్, అగ్నిమాపక నియమ నిబంధనలు పాటించి, ఈ వారోత్సవాలలో మీ అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి తగిన చర్యలు తీసుకొని ప్రమాదాల నివారించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. అగ్నిమాపక శాఖ అందిస్తున్న సేవలను యంత్ర పరికరాలను సిబ్బంది ఏవిధంగా వినియోగిస్తారో వివరించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యయులు, పాఠశాల సిబ్బంది అలాగే అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రపంచ వారసత్వ దినోత్సవము



శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్): ప్రపంచ వారసత్వ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శి ఆదేశానుసారము జిల్లా పర్యాటక శాఖ మరియు సెట్ శ్రీ మరియు ఇంటెక్. ప్రభుత్వ మహిళ మరియు పురుష కళాశాల విద్యార్థిని విద్యార్థులతో ర్యాలీని నిర్వహించడమైనది

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రసిద్ధి గాంచిన ఉమా రుద్రకోటేశ్వర ఆలయం నుండి ప్రభుత్వ పురుష మరియు మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించడమైనది. ఇంటాక్ కమిటీ వారు ఇందులో పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు ఆలయ విశిష్టతను విద్యార్థులకు తెలియజేసినారు. జిల్లా టూరిజం అధికారి ఎన్. నారాయణ రావు మాట్లాడుతూ కోటేశ్వర ఆలయాన్ని హెర్టైజ్ గుర్తింపు కొరకు వాక్ నిర్వహించడమైనదన్నారు. గొప్ప చరిత్ర కలిగిన ఆలయాన్ని పురావస్తు శాఖ వారు గుర్తించాలని కోరియున్నారు.

ఈ కార్యక్రమానికి ఇందులో పాల్గొన్నవారు సెట్ శ్రీ సీఈవో బి ప్రసాద్ రావు, ఇంటర్ కన్వీనర్ రాధా ప్రసాద్, టూరిజం మెంబర్స్ నాగవల్లి హెూటల్ ఎండి వి ఆనంద్ గారు. గ్రాండ్ హెూటల్ ఎండి సతీష్, పురుష కళాశాల అధ్యాపకులు ప్రతిష్ట, మహిళ కళాశాల అధ్యాపకులు వరలక్ష్మి పర్యాటక సిబ్బంది మరియు ఆరవల్లి ప్రధాన అర్చకులు శ్రీరామమూర్తి, దేవాదాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు ఇంటెక్ మెంబర్ కొమ్ము రమణమూర్తి పాల్గొన్నారు.



# ఈ సమస్య ఉంటే.. గాయం అయితే రక్తస్రావం ఆగదు..!



మనకు ఏదైనా దెబ్బతగిలినప్పుడు.. కొంచెం రక్తం కారి, వెంటనే గడ్డ కడుతుంది. రక్తం గడ్డకట్టకుండా.. ఆగకుండా రక్తస్రావమవుతూ ఉంటే.. ప్రాణాలకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. ఈ అరుదైన వ్యాధిని వైద్యపరిభాషలో హిమోఫిలియా అంటారు. ఈ రోజు వరల్డ్ హిమోఫిలియా డే. ప్రపంచ హిమోఫిలియా సమాఖ్య ఏటా ఏప్రిల్ 17న హిమోఫిలియా దినం నిర్వహిస్తోంది. హిమోఫిలియా గురించి అవగాహన కల్పించడానికి, ఈ సమస్యతో బాధపడేవారికి మెరుగైన జీవతం గడపడానికి సహాయపడేందుకు దీన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా.. హిమోఫిలియా అంటే ఏమిటి..? దీని లక్షణాలు..? ఎందుకు వస్తుంది.

**హిమోఫిలియా అంటే..**

మనిషి శరీరంలో రక్తప్రసరణ వ్యవస్థలో రక్తం గడ్డకట్టేందుకు కొన్ని రసాయనాలు ఉంటాయి. వాటిని కోయాగ్యులేషన్ ఫాక్టర్స్ అంటారు. ఇవి లేకపోతే మనకు ఏదైనా దెబ్బతగిలినప్పుడు ఆగకుండా రక్తస్రావమవుతూ ఉంటుంది. ఈ వ్యాధిని హిమోఫిలియా-ఏ, బీగా విభజించారు. ఏ,బీ కేసుల్లో ఒకే రకమైన లక్షణాలు ఉంటాయి. 'ఫ్యాక్టర్ 8' లోపం కారణంగా హిమోఫిలియా ఏ వస్తుంది. ఫ్యాక్టర్ 9 లోపం కారణంగా 'బి' వస్తుంది.

**ఈ లక్షణాలు కనిపిస్తాయ్..**

హిమోఫిలియా కారణంగా.. ఏదైనా దెబ్బతగిలినప్పుడు ఆగకుండా రక్తస్రావం అవుతూ ఉంటుంది. కొన్నిసార్లు నోటిలో, ముక్కు ద్వారా బ్లీడింగ్ కావచ్చు. చిన్న గాటుకే రక్తస్రావం ఎక్కువగా ఉంటుంది. ఎలాంటి గాయం లేకుండానే కీళ్లలో రక్తస్రావం జరుగుతుంది. దీనివల్ల భవిష్యత్‌లో తీవ్ర దుష్పరిణాలు సంభవించే అవకాశం ఉంది. హిమోఫిలియా ఎక్కువగా వారసత్వంగా వచ్చే జన్యుపరమైన వ్యాధి. రక్తప్రసరణ వ్యవస్థకు చెందిన ఈ సమస్య ఎక్కువగా మగపిల్లలకు మాత్రమే సంక్రమించే అవకాశం ఉంది.

**చికిత్స..**

హిమోఫిలియా బాధితులు దెబ్బలు తగలకుండా జాగ్రత్త పడాలి. బాధితులు చికిత్స కోసం ఒకరోజు ఆసుపత్రిలో ఉంటే సరిపోతుంది. ప్రస్తుతం అత్యాధునిక 'మోనోక్లోనల్ యాంటీబాడీ' చికిత్సా విధానం అందుబాటులోకి వచ్చింది. ఫ్యాక్టర్ 8 స్థాయిలు మెరుగవడానికి ఇది సహాయపడుతుంది.

# వాల్ నట్స్‌తో మంచి కొలెస్ట్రాల్





కొలెస్ట్రాల్ అనగానే మన ఆరోగ్యానికి హాని చేస్తుందని కంగారు పడతాం. మన బాడీలో కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటే.. గుండె సమస్యలు వస్తాయనే భావనలో ఉంటాం. నిజానికి.. కొలెస్ట్రాల్ రెండు రకాలు ఉంటుంది. మంచి కొలెస్ట్రాల్, చెడు కొలెస్ట్రాల్. మంచి కొలెస్ట్రాల్ రక్తనాళాల్లోని చెడు కొలెస్ట్రాల్‌ను తొలగించి, లివర్‌కు పంపిస్తుంది. మన రక్తంలో చెడు కొలెస్ట్రాల్ తక్కువగా ఉండాలి, మంచి కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉండాలి. అప్పుడే గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హెచ్‌డిఎల్ స్థాయి తక్కువగా ఉంటే. గుండె రక్తనాళాల వ్యాధి ప్రమాదం పెరుగుతున్నట్లే. హార్ట్ ఎటాక్ రావడానికి బలమైన కారణం ఎల్‌డిఎల్ పెరగడం కన్నా హెచ్‌డిఎల్ తగ్గడమే.

మనం ఆరోగ్యంగా ఉండాలంటే.. చెడు కొలెస్ట్రాల్ తగ్గించుకుంటూ.. మంచి కొలెస్ట్రాల్ పెంచుకోవాలి. మంచి కొలెస్ట్రాల్ మరీ తక్కువగా ఉంటే రక్తనాళాల్లో పూడికలు తెచ్చే అథెరోస్క్లెరోసిస్ వ్యాధి, గుండెపోటు రావచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మన శరీరంలో మంచి కొలెస్ట్రాల్ స్థాయిలు పెంచడానికి ఎలాంటి ఆహార పదార్థాలు తీసుకోవాలి.

**మంచి కొలెస్ట్రాల్**

**చియా సీడ్స్..**

చియా సీడ్స్‌లో ఒమేగా - 3 ఫ్యాటీ యాసిడ్స్, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు వంటి పోషకాలు మెండుగా ఉంటాయి. చియా సీడ్స్‌లోని కరిగే ఫైబర్ చెడు కొలెస్ట్రాల్‌ను కరిగిస్తుంది. ఒమేగా -3 ఫ్యాటీ యాసిడ్స్ మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను మెరుగుపరుస్తాయి. చియా సీడ్స తరచుగా మీ డైట్‌లో చేర్చుకుంటే.. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది, గుండె ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. ఇవి హైపర్‌టెన్షన్, ఆక్సీకరణ ఒత్తిడి స్థాయిలను తగ్గిస్తాయి.

**బార్లీ..**

బార్లీ.. వేసవి కాలంలో మీ డైట్‌లో కచ్చితంగా చేర్చుకోవలసిన ఆహారం ఇది. దీనిలో క్యాల్షియం, ఇనుము, మాంగనీసు, మెగ్నీషియం, జింక్, రాగి వంటి మినరల్స్‌తో పాటు విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు మెండుగా ఉంటాయి. బార్లీలోని బీటా - గ్లూకాన్ మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడానికి, చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి తోడ్పడతాయి. బార్లీలోని కరిగే ఫైబర్ చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను కరిగిస్తుంది. బార్లీ గింజలు.. గుండె సమస్యల ముప్పు తగ్గిస్తాయి.

**వాల్ నట్స్..**

వాల్‌నట్స్‌లో ప్రధానంగా ఒమేగా-3 ఫ్యాట్ ఉంటుంది, ఇది ఒక రకమైన మోనోశాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్. దీనికి గుండెను ఆరోగ్యంగా, బలంగా ఉంచే శక్తి ఉంటుంది. ఒమేగా - 3 ఫ్యాటీ యాసిడ్స్ రక్త కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి.

**కొబ్బరి నూనె..**

కొబ్బరి నూనెలో సంతృప్త కొవ్వులు ఉన్నప్పటికీ, ఈ కొవ్వులో దాదాపు 50% లారిక్ యాసిడ్ ఉంటుంది. శరీరంలో మంచి కొలెస్ట్రాల్ స్థాయిని బాగా పెంచడానికి ఈ లారిక్ యాసిడ్ బాధ్యత వహిస్తుంది. కొరోనరీ ఆర్టరీ వ్యాధితో బాధపడేవారిపై జరిపిన అధ్యయనంలో.. కొబ్బరి నూనె మంచి కొలెస్ట్రాల్ స్థాయిని గణనీయంగా పెంచిందని గుర్తించారు.

**సోయా బీన్స్..**

సోయా బీన్స్‌లో అసంతృప్త కొవ్వు, ఫైబర్, ప్రొటీన్లు మెండుగా ఉంటాయి. ఇందులో ఉండే.. ఐసోఫ్లేవోన్లు హెచ్‌డిఎల్ స్థాయిని పెంచుతాయి. ఫైటోఈస్ట్రోజెన్‌లు ఎల్‌డిఎల్ స్థాయిని, ట్రైగ్లిజరైడ్‌లను తగ్గిస్తాయి. మీ రక్తంలో HDL స్థాయిలను పెంచుకోవడానికి, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.

# వేసవిలో నిమ్మరసం వల్ల ఉపయోగాలు



వేసవి కాలంలో శరీరాన్ని హైడ్రేటెడ్ గా ఉంచుకోవడానికి ఎక్కువ నీరు తీసుకోవాలి. నిమ్మకాయ నీరు ఆరోగ్యానికి చాలా ఉపయోగకరంగా పరిగణించబడుతుంది. ప్రతి ఇంట్లో సులువుగా లభించే నిమ్మరసం ఆరోగ్య గుణాలతో నిండి ఉంది. నిమ్మకాయ ఆరోగ్యానికి చాలా ఉపయోగకరంగా పరిగణించబడుతుంది.

నిమ్మకాయలో విటమిన్ సి పుష్కలంగా లభిస్తుంది. ఇది కాకుండా, థయామిన్, నియాసిన్, రిబోఫ్లావిన్, విటమిన్ B-6, విటమిన్ E మరియు ఫోలేట్ వంటి విటమిన్లు నిమ్మకాయలో ఉన్నాయి. చాలా మంది నిమ్మకాయను దాని రుచి మరియు రుచి కారణంగా మాత్రమే తినడానికి ఇష్టపడతారు. కానీ నిమ్మకాయలో ఆశ్చర్యకరమైన ప్రయోజనాలు ఉన్నాయి.

ఆయుర్వేదంలో నిమ్మకాయ చాలా ప్రయోజనకరమైనదిగా పరిగణించబడుతుంది. నిమ్మకాయ నీటిని తీసుకోవడం ద్వారా ఊబకాయం సమస్యను అధిగమించవచ్చు. రక్తపోటు, డిప్రెషన్ మరియు కాలేయానికి నిమ్మకాయ చాలా మంచిది. బట్టతల మరియు జుట్టు సమస్యను తొలగించడానికి నిమ్మకాయను ఉపయోగిస్తారు. వేసవిలో నిమ్మకాయతో చేసిన డ్రింక్ తీసుకోవడం ద్వారా శరీరాన్ని హైడ్రేషన్ సమస్య నుంచి కాపాడుకోవచ్చు.

**1. రోగనిరోధక శక్తి:** వేసవి కాలంలో నిమ్మరసం తాగడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. నిమ్మకాయ సిట్రస్ పండ్లలో ఒకటి, నిమ్మకాయ విటమిన్ సి యొక్క మంచి మూలం, మరియు విటమిన్ సి రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో సహాయపడుతుంది.

**2. బరువు తగ్గిస్తుంది:** మీరు ఊబకాయం సమస్యతో ఇబ్బంది పడుతుంటే, మీరు రోజూ ఉదయం ఖాళీ కడుపుతో ఒక గ్లాసు నిమ్మరసం తీసుకోవాలి. నిమ్మకాయ నీరు శరీరం నుండి విషపూరిత మూలకాలను అంటే యాంటీఆక్సిడెంట్లను బయటకు తీయడం ద్వారా బరువు తగ్గించడంలో సహాయపడుతుంది. మీరు ఊబకాయం సమస్యతో ఇబ్బంది పడుతుంటే, మీరు రోజూ ఉదయం ఖాళీ కడుపుతో ఒక గ్లాసు నిమ్మరసం తీసుకోవాలి.

**3. డిప్రెషన్:** డిప్రెషన్‌తో బాధపడేవారికి నిమ్మరసం తీసుకోవడం మంచి ఎంపిక. నిమ్మకాయలో ఉండే గుణాలు డిప్రెషన్‌ను దూరం చేయడంలో సహాయపడతాయి.

**4. రక్తపోటు:** లెమన్ వాటర్ తీసుకోవడం రక్తపోటు రోగులకు చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. నిమ్మకాయలో సిట్రస్ యాసిడ్ ఉంటుంది. నిమ్మకాయలో ఉండే విటమిన్-సి రక్తపోటును సమతుల్యంగా ఉంచడానికి పని చేస్తుంది.

**5. జీర్ణక్రియ:** మీరు జీర్ణక్రియ సమస్యతో ఇబ్బంది పడుతుంటే, నిమ్మరసంలో బ్లాక్ సాల్ట్ కలుపుకుని తాగండి. నిమ్మ నీరు హైడ్రోక్లోరిక్ యాసిడ్ మరియు పిత్త స్రావం ఉత్పత్తిని పెంచుతుంది, ఇది జీర్ణక్రియ మరియు కడుపు గ్యాస్ సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది.

**6. కిడ్నీ:** నిమ్మకాయలో ఉండే గుణాలు రాళ్ల ఏర్పడకుండా నిరోధిస్తాయి. నిమ్మకాయ యొక్క స్వభావం ఆమ్లంగా ఉండవచ్చు, కానీ ఇది శరీరంలో ఆల్కలీన్ ప్రభావాన్ని ఇస్తుంది మరియు నిమ్మకాయ నీటిని తీసుకోవడం మూత్రపిండాలకు క్లెన్సర్‌గా పనిచేస్తుంది.

**7. చర్మం:** నిమ్మకాయ చర్మానికి ఎంతో మేలు చేస్తుందనడంలో సందేహం లేదు. వేసవిలో రోజూ నిమ్మరసం తీసుకోవడం చర్మానికి మంచిదని భావిస్తారు. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మరియు విటమిన్ సి చర్మం దెబ్బతినడాన్ని తగ్గిస్తుంది మరియు చర్మం నుండి నూనెను తొలగిస్తుంది, ఇది కాకుండా, మచ్చలను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది.

**8. నోటి దుర్వాసన:** నిమ్మకాయ నీరు కడుపుకు మరియు బరువు తగ్గడానికి ప్రయోజనకరంగా మాత్రమే పరిగణించబడదు, కానీ నిమ్మకాయ సహజమైన మౌత్ ఫ్రెషనర్. ప్రతిరోజూ ఉదయం నిమ్మరసం వాడటం వల్ల నోటి దుర్వాసన క్రమంగా తొలగిపోతుంది.

**9. శక్తి:** నిమ్మకాయ నీటిని తీసుకోవడం శక్తికి చాలా మంచిదని భావిస్తారు. లెమన్ వాటర్ తాగడం వల్ల ఒత్తిడిని ఎదుర్కోవడానికి చాలా శక్తి లభిస్తుంది మరియు మానసిక స్థితి తేలికగా ఉంటుంది మరియు శరీరాన్ని శక్తివంతంగా మార్చవచ్చు.

**10. హైడ్రేషన్:** లెమన్ వాటర్ తాగడం వల్ల వేసవిలో శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచుకోవచ్చు. నిమ్మకాయలో అనేక విటమిన్లు మరియు ఖనిజాలు ఉంటాయి, ఇవి శరీరాన్ని వేడి నుండి రక్షించడంలో సహాయపడతాయి.

# వేసవిలో చల్లదనానికి పటిక బెల్లం తినండి



పటిక బెల్లం, మిశ్రి, రాక్ షుగర్ ఎలా పిలుచుకున్నా దీంతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయన్నది మాత్రం నిజం. ఈ చక్కెరను పూర్తిగా శుద్ధి చేయరు. ఈ పటిక బెల్లాన్ని ఆయుర్వేద ఔషధాల తయారీలో ఎక్కువగా వాడతారు. చక్కెరతో పోలిస్తే పటిక బెల్లం తక్కువ తియ్యగా ఉంటుంది. కానీ బోలెడన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి.

పటిక బెల్లంలో ఖనిజాలు, విటమిన్లు, అమైనో ఆమ్లాలు ఎక్కువగా ఉంటాయి. మాంసాహారంలో దొరికే విటమిన్లు పటిక బెల్లం ద్వారా లభిస్తాయి. వేసవికాలంలో పటిక బెల్లం తినడం ద్వారా అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి.

**వేసవిలో పటిక బెల్లం ఆరోగ్య ప్రయోజనాలు:**

**1. చక్కెరకు బదులు పటిక బెల్లం:** టీ, కాఫీ, పండ్ల రసాలలో సాధారణ చక్కెరక బదులు పటిక బెల్లం వాడటం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. పటిక బెల్లం శరీరాన్ని చల్లబరుస్తుంది. ఇందులోని పోషకాల వల్ల వేసవికాలంలో త్వరగా నీరసించి పోకుండా ఉంటారు.

**2. జీర్ణక్రియకు తోడ్పడుతుంది:** పటిక బెల్లంలోని డైజెస్టివ్ ఎంజైమ్ లు స్రావాన్ని ప్రోత్సహించడం ద్వారా జీర్ణవ్యవస్థను ప్రేరేపిస్తుంది. ఆహారాన్ని త్వరగా, ప్రభావవంతంగా జీర్ణం చేస్తుంది.

**3. కాల్షియం, ఐరన్, ఫాస్ఫరస్:** ఆరోగ్యకరమైన ఎముకలు, దంతాలకు అవసరమయ్యే కాల్షియం, ఐరన్, ఫాస్పరస్ పటిక బెల్లంలో పుష్కలంగా ఉంటాయి.

**4. దగ్గు, జలుబు నుండి ఉపశమనం:** పటిక బెల్లంలోని గొప్ప ఔషధ గుణాల వల్ల ఆయుర్వేదంలో ఎక్కువగా వాడతారు. గొంతు నొప్పి ఉన్నవారు పటిక బెల్లాన్ని చప్పరించడం ద్వారా ఉపశమనం పొందుతారు. దగ్గుతో బాధపడే వారికి పటిక బెల్లం ద్వారా ఫలితం కనిపిస్తుంది.

**5. శక్తిని పెంచుతుంది:** పటిక బెల్లంలోని ఔషధ గుణాలు, పోషకాల వల్ల దీనిని తీసుకున్న వెంటనే శక్తినిస్తుంది. రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది.

**6. ఇన్‌ఫ్లమేషన్‌తో పోరాడుతుంది:** పటిక బెల్లంలో గ్లైసిరైజిన్ అనే సహజ సమ్మేళనం ఉంటుంది. ఇది యాంటీ ఇన్‌ఫ్లమేటరీ ప్రభావాలను కలిగి ఉంటుంది. ఆయుర్వేదం ప్రకారం శరీరంలో మంటను తగ్గించడంలో సహాయపడుతుంది.

**7. ఒత్తిడిని, ఆందోళనను తగ్గిస్తుంది:** పటిక బెల్లంలోని పోషకాలు నాడీ వ్యవస్థ పనితీరును మెరుగుపరుస్తాయి. ఒత్తిడితో ఉన్న వారు చిటికెడు పటికెడు బెల్లాన్ని చప్పరిస్తే మంచి ప్రయోజనం ఉంటుంది.

**8. తాజా శ్వాస:** భోజనం తరువాత నోరు కడుక్కోకపోయినా, నోరు పుక్కిలించకపోయినా, ఆ బాక్టీరియా చిగుళ్ళ సందుల్లో ఉండిపోయి చెడు వాసన కలిగిస్తుంది. పటిక బెల్లం లేక మిశ్రి భోజనం తరవాత తింటే చెడు వాసన పోగొట్టి, తాజా శ్వాస నింపుతుంది.ఇది నోట్లో మరియు శ్వాసలో తాజాదనాన్ని నిర్ణయిస్తుంది.


**9. హిమోగ్లోబిన్ స్థాయిలు పెంచుతుంది:** తక్కువ హిమోగ్లోబిన్ స్థాయి ఉన్న వాళ్ళు రక్తహీనత, పాలిపోయిన చర్మం, మైకం, అలసట, నీరసం వంటి సమస్యలతో బాధపడతారు. పటిక బెల్లం హిమోగ్లోబిన్ స్థాయి పెంచడమే కాకుండా రక్త ప్రసరణని పునరుద్ధరిస్తుంది. జీర్ణక్రియలో సహాయం చేస్తుంది. పటిక బెల్లం నోటికి తాజాదనం ఇవ్వడమే కాకుండా, సోంపుతో వేసుకుంటే జీర్ణక్రియలో కూడా సహాయం చేస్తుంది. అందులో ఉన్న లక్షణాలు జీర్ణ ప్రక్రియని వెంటనే మొదలుబెట్టిస్తాయి. కనుక, అజీర్తిగా ఉంటే భోజనం అయిన వెంటనే మిశ్రి పలుకులు వేసుకోండి.

# కాళ్లు తిమ్మిరెక్కుతుంటే నిర్లక్ష్యం వద్దు

వయస్సుతో సంబంధం లేకుండా కొంతమందికి కాళ్లలో తిమ్మిర్లు ఎక్కడం జరుగుతుంటుంది. లేదా కాళ్లలో ఏదో పాకుతున్నట్టుగా అన్పిస్తుంటుంది. సాధారణంగా డయాబెటిస్ లక్షణమనుకుంటారు చాలామంది. కానీ ఇతర గంభీరమైన వ్యాధి లక్షణం కావచ్చు. తస్మాత్ జాగ్రత్త అంటున్నారు వైద్యులు.

శరీరంలో నెర్వ్ దెబ్బతినడమంటే చాలా గంభీరమైన పరిస్థితిగా చెప్పవచ్చు. నరం దెబ్బతిన్నప్పుడు కాళ్లలో తిమ్మిరి ఎక్కడం లేదా ఏదైనా పాకుతున్నట్టు అన్పించడం జరుగుతుంటుంది. ఈ సమస్యను ప్యారేస్థీషియా అంటారు. ఈ సమస్య తలెత్తినప్పుడు కాళ్లు తిమ్మిరెక్కుతుంటాయి. లేదా కాళ్లలో సత్తువ కోల్పోయినట్టుగా అన్పిస్తుంది. చాలామంది డయాబెటిస్ వ్యాధి లక్షణంగా తేలిగ్గా తీసుకుంటారు. కానీ నరం దెబ్బతినడం వల్ల వచ్చే సమస్య ఇది. ఈ సమస్య ఉన్నప్పుడు చాలా అప్రమత్తంగా ఉండాలి. తక్షణం వైద్యుడిని సంప్రదించాల్సి ఉంటుంది.

థైరాయిడ్ గ్లాండ్ తగినంత హార్మోన్ ఉత్పత్తి చేయనప్పుడు హైపో థైరాయిడిజమ్ సమస్య ఉన్నట్టుగా పరిగణిస్తారు. హార్మోన్ లోపముంటే కాళ్లలో తిమ్మిరి లేదా ఏదో పాకుతున్నట్టు ఉంటుంది. మీక్కూడా ఈ సమస్య ఉంటే తక్షణం వైద్యుడిని




సంప్రదించాలి.

**కిడ్నీ సమస్య:** కిడ్నీ వ్యాధి ఉంటే..మజిల్స్ డ్యామేజ్ అవుతుంటాయి. ఫలితంగా చేతులు తిమ్మిరెక్కడం లేదా పట్టు కోల్పోవడం వంటి లక్షణాలు కన్పిస్తాయి. మీ కాళ్లకు ఇదే సమస్య ఉంటే కిడ్నీ వ్యాధిగా అనుమానించాల్సిందే.

**డయాబెటిస్ సమస్య:** శరీరంలో బ్లడ్ షుగర్ లెవెల్స్ పెరిగినప్పుడు సాధారణంగా కాళ్లు తిమ్మిరెక్కడం ప్రధానంగా కన్పిస్తుంది. శరీరంలో బ్లడ్ షుగర్ స్థాయి పెరిగితే నరాలు బలహీనమై ఈ పరిస్థితి తలెత్తుతుంది. అందుకే ఈ లక్షణం ఎప్పుడు కన్పించినా నిర్లక్ష్యం చేయవద్దు.

**విటమిన్ బి12 లోపం:** నరాల పటుత్వానికి దోహదపడే అతి ముఖ్యమైన విటమిన్ ఇది. శరీరంలో విటమిన్ బి 12 లోపిస్తే కాళ్లు తిమ్మిరెక్కడం సమస్య ఉత్పన్నమౌతుంది. శరీరానికి విటమిన్ బి12 చాలా అవసరం. ఎక్కువగా ఈ విటమిన్ మాంసాహారంలో సమృద్ధిగా లభిస్తుంది.

# గ్రీన్ టీ ఏ సమయంలో తాగితే మంచిది



గ్రీన్ టీ ఆరోగ్యానికి చాలా మంచిది. అందుకే చాలామంది తరచూ గ్రీన్ టీ తాగుతుంటారు. గ్రీన్ టీ తాగడం వల్ల ఆరోగ్యపరంగా చాలా ప్రయోజనాలున్నాయి. కానీ తగిన జాగ్రత్తలు మాత్రం తీసుకోవల్సిందేనంటున్నారు. లేనిపక్షంలో పలు సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది.

గ్రీన్ టీ అంటే వివిధ రకాల ఆరోగ్య ప్రయోజనాలకు కేరాఫ్‌గా చెప్పవచ్చు. అందుకే ఎక్కువమంది వైద్యులు గ్రీన్ టీ తీసుకోమనే సూచనలిస్తుంటారు. అయితే గ్రీన్ టీతో ప్రయోజనాలతో పాటు హాని కూడా ఉందనే విషయం చాలామందికి తెలియదు. అంటే గ్రీన్ టీను ఎప్పుడు పడితే అప్పుడు తాగకూడదు. గ్రీన్ టీ విషయంలో ఉన్న ఆంక్షలేంటో తెలుసుకుందాం..

**బరువు తగ్గించేందుకు:** గ్రీన్ టీలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరం మెటబోలిజంను వృద్ధి చేస్తాయి. గ్రీన్ టీ తాగడం వల్ల శరీరంలో క్రమక్రమంగా కొవ్వు కరుగుతుంటుంది. రోజువారీ వ్యాయామం కంటే ముందు తీసుకోవడం మంచిది.

**గ్రీన్ టీ ఎప్పుడు తాగాలి, ఏది సరైన సమయం:** చాలామంది భోజనం చేసిన గంట తరువాత గ్రీన్ టీ తాగడాన్ని ఇష్టపడుతుంటారు. గ్రీన్ టీలో ఉండే ట్యానిన్ వల్ల కడుపులో మంట, మలబద్ధకం, కడుపు నొప్పి సమస్య ఉత్పన్నమౌతుంది. గ్రీన్ టీని ఎన్నడూ పరగడుపున తీసుకోకూడదు. ఒకరోజుకు 3 కప్పుల కంటే ఎక్కువ గ్రీన్ టీ తాగితే ఆరోగ్యానికి హాని చేకూరుతుంది. పడుకునే ముందు తాగితే డీ హైడ్రేషన్ సమస్య తలెత్తవచ్చు.

**కేన్సర్ నుంచి విముక్తి:** కేన్సర్ అనేది అత్యంత గంభీరమైన వ్యాధి. ఇంతటి సీరియస్ వ్యాధిని కూడా గ్రీన్ టీతో తగ్గించవచ్చు. ఇందులో ఉండే పోలీఫెనాల్స్..ట్యూమర్, కేన్సర్ కణాల్ని నియంత్రించడంలో దోహదపడతాయి. ప్రత్యేకించి ప్రోస్టేట్, బ్లెస్ట్ కేన్సర్‌కు ఉపయోగపడుతుంది.

**కొలెస్ట్రాల్ నియంత్రణ:** గ్రీన్ టీ తాగడం వల్ల రక్తంలో చెడు కొలెస్ట్రాల్ పరిమాణం తగ్గుతుంది. దీనివల్ల బ్లడ్ సెల్స్‌లో బ్లాకేజ్‌లు ఉంటే తగ్గిపోతాయి. అందుకే గుండెపోటు వ్యాధుల ముప్పు చాలావరకూ తగ్గుతుంది.

**స్కిన్ ఇన్‌ఫెక్షన్:** చర్మ పరిరక్షణలో గ్రీన్ టీ అద్భుతంగా ఉపయోగపడుతుంది. చర్మం దెబ్బతిన్నప్పుడు, చర్మ కణాల పునర్నిర్మాణంలో గ్రీన్ ఉపయోగం ఎక్కువే. ఇందులో స్కిన్ ఇన్‌ఫెక్షన్ నుంచి రక్షించే గుణాలు ఎక్కువ. స్వెల్లింగ్ సమస్య తగ్గుతుంది. చర్మంపై పింపుల్స్ ఉంటే తగ్గిపోతాయి.

## రామకృష్ణా రావు మృతికి సంతాపం

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ఆకాశవాణి, దూరదర్శన్ విశాఖపట్నం, హైదరాబాద్, ఢిల్లీ కేంద్రాల డైరెక్టర్ గా పని చేసిన అధికారి, జర్నలిస్ట్ రామకృష్ణా రావు మృతి పట్ల ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడెమీ మాజీ చైర్మన్ అదపాక సత్యా రావు సంతాపం వ్యక్తం చేశారు.

మంగళవారం ఉదయం విశాఖపట్నంలో రామకృష్ణా రావు స్వర్గస్తులయ్యారన్న వార్త తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని ఆయన పేర్కొంటూ విచారం వ్యక్తం చేశారు. ఎక్కువ కాలం ఆకాశవాణి, దూరదర్శన్ వార్తా విభాగం ఇంచార్జ్ గా పనిచేసి, జర్నలిస్తులతో సత్సంబంధాలు నెరపేవారని, ఎంతో ఆత్మీయత కనబరిచేవారని సత్యా రావు మంగళ వారం విడుదల చేసిన ప్రకటన లో తెలిపారు. రాష్ట్రపతులు, ప్రధానమంత్రులు, ఇతర వీవీఐపీల పర్యటనల సందర్భంగా ఆయన ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించేవారని సత్యా రావు గుర్తు చేశారు. ఉత్తరాంధ్ర జిల్లాలతో మంచి సుపరిచయాలు కలిగిన వ్యక్తి అని ఆయన అన్నారు. రామకృష్ణా రావు ఆత్మకు శాంతి కలగాలని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని సత్యా రావు తెలిపారు.

## బంజారాహిల్స్ డీఏవీ స్కూల్ ఘటన.. డ్రైవర్‌కు 20 ఏళ్ల జైలు శిక్ష

బంజారాహిల్స్‌లోని డీఏవీ స్కూల్‌లో చిన్నారిపై లైంగిక దాడి వ్యవహారంలో డ్రైవర్ రజనీకుమార్‌ను నాంపల్లి ఫాస్ట్ ట్రాక్ కోర్టు దోషిగా తేల్చింది. నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ న్యాయస్థానం తీర్పు వెలువరించింది. ఈ కేసులో డీఏవీ స్కూల్ ప్రిన్సిపల్ మాధవిని కోర్టు నిర్దోషిగా తేల్చింది.

డీఏవీ స్కూల్‌లో చదువుతున్న నాలుగేళ్ల బాలికపై గత ఏడాది అక్టోబర్ 17న లైంగిక దాడి జరిగింది. ప్రిన్సిపల్ కారు డ్రైవర్‌గా పనిచేస్తున్న రజనీకుమార్ పలుమార్లు దాడికి పాల్పడ్డాడు. అదే ఏడాది 19న పోలీసులు అతడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. బాలికపై లైంగిక దాడికి సంబంధించిన సాక్ష్యాలను బంజారాహిల్స్ పోలీసులు కోర్టుకు సమర్పించారు. విచారణ అనంతరం రజనీకుమార్‌ను న్యాయస్థానం దోషిగా ప్రకటించింది.

## చనిపోయిన టీచర్‌కు 'టెన్త్' మూల్యాంకనం విధులు

**గుంటూరు:** చనిపోయిన మాస్టారుకు పదో తరగతి మూల్యాంకన విధులు కేటాయించడం అందరినీ విస్మయానికి గురి చేస్తోంది. గుంటూరు జిల్లా తెనాలి ఐతానగర్‌లోని ఎన్ఎస్ఎస్ఎం హైస్కూల్‌లో గణిత ఉపాధ్యాయుడు జి.నాగయ్య కొద్దికాలం కిందట చనిపోయారు. అయితే రేపటి నుంచి నిర్వహించనున్న పదో తరగతి మూల్యాంకన విధులు ఆయనకూ కేటాయిస్తూ జిల్లా విద్యాశాఖాధికారి ఉత్తర్వులిచ్చారు.

దీనిపై ఆ పాఠశాల తల్లిదండ్రుల కమిటీ ఛైర్మన్ ఎం.రాజు సోమవారం స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. విధుల పట్ల విద్యాశాఖాధికారి నిర్లక్ష్యంగా వ్యవహరించారంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయమై తెనాలి డివిజన్ ఉప విద్యాశాఖాధికారిణి నిర్మలను వివరణ కోరగా.. పాఠశాల నుంచి వచ్చిన జాబితాను పంపామని, రికార్డుల పరంగా ఆయన చనిపోయినట్లు ఎటువంటి ధ్రువపత్రం సమర్పించలేదన్నారు

## సపర్యలు చేయలేక చంపేశాడు.. తల్లిని గొంతునులిమిన తనయుడు

సదాశివనగర్, న్యూస్‌టుడే: నవమాసాలు మోసి కనిపెంచిన అమ్మకు బిడ్డలే లోకం.. పిల్లలకు కాస్త నలత చేస్తే తాను కలత చెందుతుంది. వారి కళ్లలో నీళ్లు కనిపిస్తే తల్లి మనసు తల్లడిల్లిపోతుంది. వారికి ఏ చిన్న బాధ కలగకుండా కంటికి రెప్పలా కాపాడుకుంటుంది. అలాంటి మాతృమూర్తిని వృద్ధాప్యంలో దగ్గరుండి చూసుకోవాల్సిన కన్న కొడుకే ఆమె పాలిట యముడై గొంతు నులిమి చంపిన హృదయ విదారక ఘటన కామారెడ్డి జిల్లా సదాశివనగర్‌లో సోమవారం వెలుగులోకి వచ్చింది. ఎస్సై రాజేశ్ కథనం ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన ఇట్టబోయిన బాలవ్వ(80) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ నడవలేనిస్థితిలో ఉంది. దగ్గరుండి బాగోగులు చూసుకోవాల్సిన కుమారుడు చిన్న బాలయ్య ఆమెను భారంగా భావించి ఈ నెల 13న రాత్రి చీరకొంగుతో గొంతు నులిమి చంపాడు. అక్కడే ఉన్న ఓ రైసుమిల్ వెనుక భాగంలో గొయ్యి తీసి పాతిపెట్టాడు. చుట్టు పక్కల వారికి అమ్మ కనిపించడం లేదని చెప్పుకొచ్చాడు. అనుమానం వచ్చిన ఎంపీటీసీ సభ్యుడు బీరయ్య ఠాణాలో ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు విచారణ చేపట్టగా కన్న కొడుకే హతమార్చినట్లు తేలింది. ఘటనా స్థలికి సీఐ రామన్, తహసీల్దార్ ధన్వాల్ చేరుకొని మృతదేహాన్ని వెలికి తీసి పంచనామా నిర్వహించారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## వైకాపా విస్తృతస్థాయి సమావేశం జయప్రదం చేయండి... కోన



పరవాడ,(శాఖ సమాచారమ్): పరవాడ మండల%శీ% వైయస్ఆర్ కాంగ్రెసు పార్టీ విస్తృతస్థాయి సమావేశం పెందుర్తి ఎమ్మెల్యే అన్నం రెడ్డి అదీప్ రాజ్ అధ్యక్షతన బుధవారం ఉదయం 9 గంటలకు దలాయిపాలెం గెస్ట్ హౌస్ నందు మండల పార్టీ ముఖ్య నాయకులు మరియు కార్య కర్తలతో ఏర్పాటు చేసినట్లు వైకాపా మండల అధ్యక్షులు కోన రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఎంపీపీ పైల వెంకట పద్మలక్ష్మి శ్రీనువాస రావు, జడ్పీటిసి పిఎస్ రాజు , వైస్ ఎంపీపీ లు బందం నాగేశ్వ రరావు భూస అప్పల రాజు, సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ ముఖ్య నాయకులు, నామినేటెడ్ పదవిలో ఉన్న నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు విధిగా హాజరై ఈ సమావేశం జయప్రదం చేయాలని రామారావు కోరారు.

# మున్సిపాలిటీ పాలన గాడిలో పెట్టండి



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం మున్సిపాలిటీ పాలన గాడిలో పెట్టాలని జనసేన పార్టీ నాయకులు కోరారు. మంగళవారం జనసేన పార్టీ జిల్లా నాయకులు వంగల దాలినాయుడు, రాజాన రాంబాబు, మండల శరత్ కుమార్, అన్నాబత్తుల దుర్గాప్రసాద్, తెర్లి సంతు, వై. నవీన్, టీ. వంశీ, రైతు బాలాజీ నాయుడు తదితరులు కోరారు. పార్వతీపురం మున్సిపాలిటీ సమస్యల పరిష్కారం చేయాలని అధికారులను కోరేందుకు మున్సిపల్ కార్యాలయానికి రాగా, మున్సిపల్ కమిషనర్, మేనేజర్, చైర్పర్సన్ ఎవరూ లేకపోవడంతో మాజీ మున్సిపల్ చైర్మన్ స్వర్గీయ తురుమళ్ళ రామమూర్తి విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ పార్వతీపురం మున్సిపాలిటీ పాలన గాడి తప్పిందని ఆరోపించారు. వర్షా కాలమే కాకుండా, వేసవి కాలంలో కూడా కుళాయిల్లో బురద నీరు సరఫరా చేసి ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుతున్నారన్నారు. అలాగే అప్పుడప్పుడు ఇస్తున్న కుళాయిల్లో అంతంతమాత్రంగానే నీరు ఇస్తున్నారన్నారు. వేసవి కావడంతో ప్రజలు తాగునీటికీ కటకటలాడుతున్నారన్నారు. అలాగే నాలుగో వార్డులోని వివేకానంద కాలనీలో ఉజ్జిడి తల్లి, దేశమ్మ తల్లి వీధుల్లో మురుగు కాలువల్లో గత కొంతకాలంగా మురుగు తీత పనులు చేపట్టకపోవడంతో దోమలు, ఈగలు, దుర్గంధంతో బాధపడుతున్నట్లు ఆ కాలనీవాసులు తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. అలాగే పట్టణాన్ని వేధిస్తున్న చెత్త డంపింగ్ యార్డ్ సమస్యతో పాటు ఏమాత్రం వర్షం పడిన మెయిన్ రోడ్ లో కాలువలు సక్రమంగా లేక నిల్వ ఉండే నీరు ప్రవహించేందుకు కాలువలు ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు. అలాగే వరహాలు గెడ్డలో పూడిక తీత పనులు చేపట్టాలన్నారు. వివేకానంద కాలనీ ఎదురుగా రాయగడ రోడ్డులో తాగునీటి పైపుకు లీకులు ఏర్పడి పెద్ద గొయ్యి ఏర్పడిందని, దానిని పూడ్చాలని పలుమార్లు స్థానికులు కోరినా మున్సిపల్ అధికారులు స్పందించలేదన్నారు. అలాగే మున్సిపాలిటీలోని కొంతమంది అధికారులు రుబాబు చేలాయిస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని ప్రజలు తమ వద్ద ఆవేదన వ్యక్తం చేశారన్నారు. వాటిని అరికట్టాలని, ఆయా సమస్యలపై చర్చించేందుకు కార్యాలయానికి వస్తే అధికారులు, పాలకులు లేకపోవడంతో స్వర్గీయ మాజీ చైర్మన్ తురుమళ్ల రామమూర్తి విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. సంబంధిత మున్సిపల్ యంత్రాంగానికి మంచి బుద్ధిని ప్రసాదించి ప్రజలకు చక్కని పాలన అందేలా చూడాలని కోరారు. నాటి పాలన నేడు అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసైనికులు పాల్గొని సమస్యలు పరిష్కరించాలని కోరారు.

# సర్వే ప్రక్రియలో సరిహద్దు రాళ్ల పనులను త్వరితగతిన పూర్తి చేయాలి



కాకినాడ, (విశాఖ సమాచారమ్): జిల్లాలో సమగ్ర రీ సర్వే ప్రక్రియలో భాగంగా చేపట్టిన సరిహద్దు రాళ్ళ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టరు డా. కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు.

మంగళవారం జిల్లా కలెక్టరు కృతికా శుక్లా.. రెవిన్యూ, సర్వే ఇతర శాఖల అధికారులతో కలిసి కాకినాడ అర్బన్ మండలం, మేడలైన్ గ్రామం వద్ద సరిహద్దు రాళ్ల పాతే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టరు కృతికా శుక్లా మాట్లాడుతూ దాదాపు వంద ఏళ్ళ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర భూ సర్వే.. జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్ష పథకానికి సంబంధించి జిల్లాలో వేగంగా రీ సర్వే పనులు జరుగుతున్నా యన్నారు. జిల్లాలో తొలి దశలో 121 గ్రామాల్లో రీ సర్వే పనులు పూర్తయ్యా యన్నారు. రీ సర్వేలో భాగంగా భూమి సరిహద్దు గుర్తింపు పనులు పూర్తైన నేపథ్యంలో ల్యాండ్ పార్శిల్ మ్యాప్(ఎల్పీఎం) ద్వారా రైతువారి, ప్రభుత్వ పోరంబోకు భూములలో సరిహద్దు రాళ్ళు వేసే ప్రక్రియను చేపట్టినట్లు కలెక్టరు తెలిపారు. సరిహద్దు రైతులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా సరిహద్దు రాళ్ళ ప్రక్రియను సవ్యంగా నిర్వహించలని..ఈ పనులు త్వరితగతిన పూర్తిచేసేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టరు అధికారులను ఆదేశించారు.

ఈ పర్యటనలో కలెక్టరు వెంట కాకినాడ ఆర్డీవో బీవి రమణ, ఏడి సర్వే బీ. లక్ష్మీనారాయణ, అర్బన్ తహసీల్దార్ సీతాపతి రావు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తురకలపూడి అగ్రికల్చరల్ బ్యాంకు చైర్మన్ గా భూషణ్



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా బుచ్చియ్యా పేట మండలం తురకలపూడి అగ్రికల్చర్ కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ గా బుదిరెడ్డి భూషణ్ ప్రభుత్వం ఉత్తర్వులు రావడంతో శాసనసభ్యులు,ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ ని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. చైర్మన్ భూషణ్ . బ్యాంక్ చైర్మన్గా అవకాశ మిచ్చిన ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ కి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి, బ్యాంక్ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన ధర్మశ్రీ తనకిచ్చిన ఈ గౌరవంతో మరింత సమర్థవంతంగా బ్యాంకు అభివృద్ధి. చేందే లా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోవిందు, గంట్ల నాయుడు, ఎల్ఐసి కాసు, గంట్ల మల్లేష్, నాని అన్నారు.

## చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాలి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఈనెల 20వ తేదీన అనగా గురువారం అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధిష్టానం నిర్ణయించిందని పార్లమెంట్ అధ్యక్షులు బుద్ద నాగ జగదీశ్వరరావు, ప్రధాన కార్యదర్శి లాలం కాశీ నాయుడు తెలియజేశారు. అన్ని నియోజకవర్గ ప్రధాన కేంద్రాలతో పాటు మండల కేంద్రాలు గ్రామ కేంద్రాల్లో పార్టీ నాయకులు కార్యకర్తలు అనుబంధ సంస్థలు అభిమానుల మధ్య కేక్ కట్ చేసి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాలి. అనంతరం రక్తదాన శిబిరాలు, అన్నదానం, పేదలకు బట్టలు పంపిణీ, నిత్యవసర సరుకులు పంపిణీ, ఆసుపత్రిలో రోగులకు రొట్టె, పళ్ళు పంపిణీ, వంటి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని, కార్యక్రమానికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు రాష్ట్ర కార్యాలయానికి తప్పనిసరిగా పంపించాలని, అలాగే సోషల్ మీడియాలో కూడా విస్తృతంగా పోస్టులు పెట్టాలని నాగ జగదీష్ కాశీ నాయుడు పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న వర్ధంతి (ఏప్రిల్ 19)



గౌతు లచ్చన్న భారతదేశంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ తరువాత సర్దార్ అనే గౌరవం పొందిన ఏకైక వ్యక్తి . లచ్చన్న సాహసానికి, కార్య దక్షతకు మెచ్చి ప్రజలిచ్చిన కితాబే సర్దార్. సర్దార్ గౌతు లచ్చన్న, వి.వి.గిరి, నేతాజి సుభాష్ చంద్రబోస్, జయంతి ధర్మతేజ, మొదలగు అనేకమంది జాతీయ నాయకులతో కలిసి భారత దేశ స్వాతంత్ర్య పోరాటాలలో పాల్గొని, అనేక పర్యాయాలు జైలుకు వెళ్ళాడు. ప్రకాశం పంతులు, బెజవాడ గోపాలరెడ్డి మంత్రివర్గంలో మంత్రి పదవి నిర్వహించిన లచ్చన్న, మద్యపాన నిషేధం విషయంలో ప్రకాశం పంతులుతో విభేదించి, అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి, ప్రకాశం ప్రభుత్వ పతనానికి కారణభూతుల య్యారు. చిన్న రాష్ట్రాలు కావాలన్నారు. తెలంగాణా కొరకు మర్రి చెన్నారెడ్డితో చేతులు కలిపారు. తెలంగాణా రాష్ట్ర అవసరాన్ని, ఔచిత్యాన్ని వివరిస్తూ పుస్తకం వ్రాశారు. ఇందిరాగాంధి అత్యవసర పరిస్థితి విధించినప్పుడు వ్యతిరేకించి, స్వేచ్ఛ కోసం పోరాడారు. చౌదరి చరణ్ సింగ్, జయప్రకాష్ నారాయణ, మసాని లతో కలసి పనిచేశారు.

తెలుగు వారి రాజకీయ జీవనములో స్వాతంత్ర్యానికి ముందు, తరువాత ప్రభావితము చేసిన నాయకుడు లచ్చన్న. కేవలము స్కూల్ విద్యకే పరిమితమైనా, ఆచార్య గోగినేని రంగా ప్రథమ అనుచరుడుగా, తెలుగులో మంచి ఉపన్యాసకుడుగా, రాజాజి ఉపన్యాసాల అనువాదకుడిగా, చరిత్ర ముద్ర వేయించుకున్న బడుగువర్గ పోరాట జీవి లచ్చన్న.

సర్దార్ గౌతు లచ్చన్న ఉత్తర కోస్తా కళింగ సీమలో ఉద్దానం ప్రాంతాన (నాటి గంజాం జిల్లా) సోంపేట తాలూకాలో బారువా అనే గ్రామంలో 1909 ఆగష్టు 16 వ తేదీన ఒక సాధారణ బీద గౌడ కుటుంబములో గౌతు చిట్టియ్య, రాజమ్మ దంపతులకు 8 వ సంతానంగా పుట్టారు. లచ్చన్న తాత, తండ్రులు గౌడ కులవృత్తే వారికి కూడుబెట్టేది. ఈతచెట్లను కోత వేసి కల్లునుత్పత్తి చేయడం, అమ్మడం చుట్టు ప్రక్క గ్రామాల్లో గల కల్లు దుకాణాలకు కల్లు సరఫరా చేయడం వారి వృత్తి. కుల వృత్తిలోకి తమ పిల్లలన్ని దించకుండా చదువులను చెప్పించాలని బారువాలో గల ప్రాథమిక పాఠశాలలో 1916లో లచ్చన్న ను చేర్చారు. లచ్చన్న బారువా ప్రాథమికోన్నత పాఠశాలలో 8 వ తరగతి వరకు చదివి ప్రక్కనే ఉన్న మందసా రాజావారి హైస్కూల్లో 9 వ తరగతిలో చేరారు. అక్కడ లచ్చన్న చదువు కొనసాగలేదు. దురలవాట్లు, చెడు సహవాసాలు కొనసాగాయి. ఫలితంగా 9వ తరగతి తప్పారు . శ్రీకాకుళంలో లచ్చన్నను ఉన్నత పాఠశాలలో చేర్పించారు. అక్కడ జగన్నాథం పంతులుగారి ఇంటిలో ఉండి చదువు సాగించారు. ఆ స్కూల్లో డ్రిల్ మాష్టారు నేమాని నరసింహమూర్తి శిక్షణలో జాతీయ భావాల్ని అలవర్చుకున్నారు. విద్యార్థి జీవితంలో మార్పు జీవన విధానంలో మార్పు. ఆలోచన ధోరణిలో మార్పు, జాతి, జాతీయత అనే ప్రాథమిక రాజకీయ పాఠాల్ని నరసింహమూర్తి వద్దనే నేర్చుకోవడం జరిగింది. లచ్చన్నకు ఆనాటికి 21 సంవత్సరాలు. 1929-30 విద్యా సంవత్సరం స్కూల్ ఫైనల్ పరీక్షకు ఎంపికై హాజరయ్యారు.

మెట్రిక్యులేషన్ చదువుతుండగానే 21వ ఏట గాంధీజీ పిలుపు విని విద్యకు స్వస్తి చెప్పి స్వాతంత్ర్యోద్యమంలో దూకారు. 1930 లో మహాత్మాగాంధీ ఉప్పు సత్యాగ్రహానికి పిలుపునిచ్చారు. దీనికి ప్రభావితుడైన లచ్చన్న బారువా సమీపంలో ఉన్న సముద్రపు నీరుతో ఉప్పు తయారుచేసి ఆ డబ్బుతో ఆ ఉద్యమాన్ని నడిపారు. విదేశీ వస్తు బహిష్కరణోద్యమంలో పాల్గొని అందరూ చూస్తుండగానే తన విలువైన దుస్తులను అగ్నికి ఆహుతి చేశారు. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొంటున్నప్పుడు లచ్చన్నను అరెస్టు చేసి టెక్కలి, నరసన్నపేట సబ్ జైళ్లలో నలభై రోజులు ఉంచారు. కోర్టు తీర్పు మేరకు మరో నెల రోజుల శిక్షను అతను బరంపురం జైల్లో అనుభవించవలసి వచ్చింది.

1932 వ సంవత్సరంలో శాసనోల్లంఘన ఉద్యమంలో పాల్గొంటున్న లచ్చన్నను బంధించి రాజమండ్రి జైల్లో ఐదు మాసాలు ఉంచారు. అంటరానితనం మీద కత్తి ఝుళిపించారు లచ్చన్న. అతను నడిపిన హరిజన సేవా సంఘాలు, చేపట్టిన హరిజన రక్షణ యాత్రలు ప్రజలను బాగా ప్రభావితం చేశాయి. బారువా గ్రామ వీధుల్లో యువజనులను వెంట వేసుకొని భజన గీతాలు పాడుతూ వెళుతుంటే గ్రామమంతా దద్దరిల్లుతున్నట్లు కనిపించేది. సవర్ణులలో ఆశ్చర్యం, హరిజనులలో ఆశలు రేకెత్తించేవి. రాత్రి పాఠశాలలు నిర్వహించి బడుగు వర్గాల విద్యాభివృద్ధికి అతనెంతో కృషి చేశారు. హరిజనులకు దేవాలయాలలో ప్రవేశం కలిగించారు. లచ్చన్న చేసిన ఆర్థిక సహాయంతో కుశాగ్రబుద్ధులైన ఎందరో హరిజన విద్యార్థులు ఉన్నత స్థానాలనలంకరించారు.

ఆచార్య గోగినేని రంగాతో లచ్చన్న స్నేహం రాష్ట్ర రాజకీయాలలో ఒక నూతన శకాన్ని ఆరంభించింది. మహాత్మాగాంధీ, పండిట్ నెహ్రూ గురు శిష్య సంబంధం లాంటిదే రంగా- లచ్చన్నల సంబంధం. నిడుబ్రోలులో రంగా స్థాపించిన రైతాంగ విద్యాలయంలో తొలి జట్టు విద్యార్థులలో లచ్చన్న ఒకడు. ఆ విశ్వవిద్యాలయంలో పొందిన శిక్షణ అతని భావి జీవితానికెంతో ఉపకరించింది. జమీందారీ వ్యతిరేక పోరాటానికి ఆయనను నడుము బిగించేటట్లు చేసింది. 1935లో రాష్ట్రంలో కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ శాఖ ఏర్పడినప్పుడు దానికి అతను సభ్యుడుగా ఎన్నికయ్యారు. ఆ రోజుల్లో రైతు సంఘాలు కాంగ్రెస్ పార్టీలోని అంగాలే. 1939లో త్రిపురలో జరిగిన అఖిలభారత కాంగ్రెస్ మహాసభ, కిసాన్ సభలను ఆంధ్రలోని పలాసలో జరపాలని తీర్మానించారు. రాహుల్ సాంకృత్యాయన్ ఈ సభలకు అధ్యక్షత వహించారు. ఈ సభలు జయప్రదం కావడానికి ప్రధాన కారకుడు లచ్చన్నే. దీనితో ఆయన పేరూ, ఆయన కార్యదీక్ష దేశమంతటా తెలిసింది. లచ్చన్న అనేక కిసాన్ ఉద్యమాలు నడిపి ఆ రోజుల్లో జమీందార్ల పక్కల్లో బల్లెంగా తయారైనవారు.

స్వాతంత్ర్యోద్యమంలో చివరి పోరాటం క్విట్ ఇండియా ఉద్యమం. 1942లో ఈ ఉద్యమంలో పాల్గొన్న లచ్చన్నను ప్రభుత్వం అతి ప్రమాదకరమైన వ్యక్తిగా గుర్తించి, ఆయనను పట్టి యిచ్చిన వారికి పదివేల రూపాయల బహుమతిని ప్రకటించింది. చివరకు ప్రభుత్వమే అతనిని బంధించి మూడేళ్ళు జైల్లో ఉంచి 1945 అక్టోబరులో విడుదల చేసింది. ఆనాటి నుంచి లచ్చన్న ఆంధ్ర అగ్రనాయకులలో ఒకరైనాడు. 1947లో లచ్చన్న ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కు రాష్ట్ర శాఖ అధ్యక్షుడయ్యాడు.

1950లో ఆచార్య గోగినేని రంగా కృషి కార్ లోక్ పార్టీని స్థాపించినప్పుడు అందులో లచ్చన్న ప్రధాన పాత్ర పోషించాడు. 1953 అక్టోబరు 1 న ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. మద్రాసు ప్రభుత్వం నుంచి ఆంధ్రులకు రావలసిన ఆస్తుల విభజనను పరిశీలించడానికై ఏర్పడిన ఆంధ్ర సంఘంలో కాంగ్రెస్ నుంచి నీలం సంజీవరెడ్డి, ప్రజా పార్టీ నుంచి తెన్నేటి విశ్వనాథం, కృషి కార్ లోక్ పార్టీనుంచి లచ్చన్న సభ్యులు. ప్రకాశం పంతులు మంత్రివర్గంలోనూ, బెజవాడ గోపాలరెడ్డి మంత్రివర్గంలోనూ, లచ్చన్న మంత్రిగా పనిచేశాడు.

1961లో రాజాజీ స్వతంత్ర పార్టీ ఏర్పాటు చేశాడు. ఆ పార్టీకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖకు సర్దార్ గౌతు లచ్చన్న అధ్యక్షుడు. 1978లో లచ్చన్న ఆంధ్రప్రదేశ్ శాసనసభలో అధికార ప్రతిపక్ష నాయకుడుగా ఉన్నాడు. పబ్లిక్ అక్కౌంట్స్ చైర్మన్ గా ఆ రోజుల్లో పనిచేశాడు. కొంతకాలం బహుజన పార్టీలో పనిచేసిన లచ్చన్న ఆ తరువాత అన్ని రాజకీయ పార్టీలతో తెగతెంపులు చేసుకుని, పార్టీలకు అతీతంగా బడుగు వర్గాల సంక్షేమానికి కృషి చేస్తూ వచ్చాడు.

సర్దార్ అంటే సేనాని. స్వాతంత్ర్యోద్యమ పోరాట వీరునిగా ఎన్నో ఉద్యమాలు నడిపిన కురువృద్ధుడు సర్దార్ గౌతు లచ్చన్న. జమీందారీ వర్గాల వ్యతిరేక పోరాట వీరునిగా ప్రజా హృదయాలలో ఆయన స్థానం చెక్కు చెదరనిది.

అణగారిన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న 2006 ఏప్రిల్ 19 న కన్ను మూశాడు. ఈయన కుమారుడు గౌతు శ్యాం సుందర్ శివాజీ తండ్రి బాటలో రాజకీయాలలో కొనసాగుతున్నారు.

**డా. జొన్నకూటి ప్రమోద్ కుమార్,**
**పైడిమెట్ట. 9490833108**

# శివారు భూములకూ సాగునీరు చేరాలి



**విజయనగరం:** శివారు భూములకు కూడా సాగునీరు అందేవిధంగా, సాగునీటి కాలువ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, అధికారులను జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ఆదేశించారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం క్రింద చేపట్టిన సాగునీటి కాలువల అభివృద్ధి పనులపై, ఛైర్‌పర్సన్ తన ఛాంబర్‌లో మంగళవారం సమీక్షించారు.

ప్రతీ ఎకరాకూ సాగునీరు అందించేందుకు కృషి చేయాలని జెడ్పి ఛైర్మన్ కోరారు. తోటపల్లి, గడిగెడ్డ, ఆంధ్ర, తాటిపూడి, తారకరామ తీర్థసాగర్ కాలువ పనుల ప్రగతిని తెలుసుకున్నారు. సాగునీటి కాలువలు ఉన్నచోట, ఈ కాలువ పనులకు మొదట ప్రాధాన్యత ఇవ్వాలని, కాలువలు లేనిచోట మేజర్, మైనర్ చెరువు పనులను, ఫీడర్ కెనాల్ పనులను చేపట్టాలని సూచించారు. కాలువలు, చెరువుల్లో జంగిల్ క్లియరెన్స్, పూడిక తీత పనులను చేపట్టాలన్నారు. పనులు నిర్వహించేందుకు ఇదే తగిన సమయమని, ఈ మూడు నెలల్లోనే అత్యంత వేగంగా పనులు నిర్వహించి పూర్తి చేయాలని సూచించారు. ఇరిగేషన్, ఉపాధిహామీ అధికారులు కలిసి సమన్వయంతో పనిచేసి, వర్షాలు ప్రారంభమయ్యేలోగా పనులను పూర్తి చేయాలని చెప్పారు. లష్కర్ల గౌరవ వేతనాలను చెల్లించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. అలాగే కాలువల్లో చెత్త వేయకుండా చూడాలని, ఇప్పటికే కాలువల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ఛైర్మన్ ఆదేశించారు.

ఈ సమావేశంలో జెడ్పి డిప్యూటీ సిఈఓ కె.రాజ్‌కుమార్, డిపిఓ శ్రీదర్‌రాజా, ఇరిగేషన్ ఇఇ రామచంద్రరావు, డిఎల్‌డిఓ లక్ష్మణరావు, ఉపాధిహామీ ఎపిడిలు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# సత్యసాయి ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సంస్థాన్ రైల్వే ఏరియా కమిటీ చలివేంద్రాన్ని ప్రారంభించారు. విశాఖపట్నం: భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సంస్థాన్ రైల్వే ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 18 నుంచి జూన్ 15 వరకు ఎండ వేడిమిని దృష్టిలో ఉంచుకుని ప్రజలకు చల్లటి మజ్జిగను అందించడానికి సాయిసౌధ ముందు తోటలో ఏర్పాట్లు చేశారు! ఈ కార్యక్రమాన్ని సంస్థ రైల్వే ఏరియా కన్వీనర్ శ్రీ పి మోహన్ రావు ప్రారంభించారు. ఈరోజు, ఈ కార్యక్రమం కింద 1000 మందికి పైగా ప్రజలకు చల్లని మజ్జిగ అందుబాటులో ఉంచబడింది! కార్యక్రమంలో అక్కయ్యపాలెం భజన మండలి సభ్యులు పాల్గొని మజ్జిగ పంపిణీ చేశారు.

# 20న ధర్నాని జయప్రదం చేయండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ స్టీల్ కార్మికులకు తక్షణం నూతన వేతనాలు అమలు చేయాలని, ప్లాంట్ పూర్తి సామర్థ్యంతో నడపాలని, ప్లాంట్ ప్రైయివేటీకరణ ఆపాలి అనే ప్రధాన డిమాండ్లతో 20న ఈ డి (వర్క్స్) కార్యాలయం ఎదుట సిఐటియు, మిత్రపక్షాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నామని, దీనిని జయప్రదం చేయాలని స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి యు రామస్వామి పిలుపునిచ్చారు. ఈ ధర్నా జయప్రదం కొరకు నేడు స్టీల్ సిఐటియు ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ స్టోర్ జంక్షన్ లో గోడపత్రులను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి యు రామస్వామి మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ణయం లో భాగంగా స్టీల్ ప్లాంట్ 100% వ్యూహాత్మక అమ్మకం కొరకు స్టీల్ యాజమాన్యం కార్మికుల మనోధైర్యాన్ని ఆర్థిక అంశాలతో కృంగతీయాలనే వైఖరితో నూతన వేతనాలు అమలు చేయడం లేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. 1982 లో సెయిల్ నుంచి విడదీసి విశాఖ ఉక్కు కర్మాగారంగా ఏర్పడిన నాటి నుంచి వేతనాలు అమలు, మరి ఏ ఇతర ఆర్థిక అంశాలు అమలులో ఇక్కడ ఎటువంటి జాప్యం లేకుండా తక్షణం అమలు అయ్యేవని ఆయన గుర్తు చేశారు. కానీ నేడు జరిగిన నూతన వేతన ఒప్పందంలో క్లాస్ నెంబర్ 8 ద్వారా యాజమాన్యం విశాఖ ఉక్కు కార్మికులకు అన్యాయం చేయాలని నిర్ణయిస్తే దానిని ఏఐటీయూసీ, ఐ ఎన్ టి యు సి సమర్థించడంతో ఈ పరిస్థితి ఉత్పన్నమైందని ఆయన వివరించారు. కనుక దీనికి వ్యతిరేకంగా ప్లాంట్ లోని ప్రధాన విభాగాలలో ప్రచారం చేసి ఆ విభాగాధిపతుల కార్యాలయాల ఎదుట ధర్నాలు నిర్వహించి వారికి వినతి పత్రాల ద్వారా సమస్య తీవ్రతను వివరించామని ఆయన అన్నారు. అందులో భాగంగానే ఈడి(వర్క్స్) కార్యాలయం ఎదుట కూడా ధర్నా నిర్వహించడం జరుగుతోందని, అప్పటికీ యాజమాన్య వైఖరిలో మార్పు రాకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

స్టీల్ సిఐటియు అధ్యక్షులు వైటి దాస్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలతో బ్లాస్ట్ ఫర్నేస్-3 ని గడచిన సంవత్సరం కాలంగా ఉత్పత్తి చేయకుండా నిలుపుదల చేశారని ఆయన అన్నారు. ప్లాంటును పూర్తి సామర్థ్యంతో నడపకుండా యాజమాన్యం, ప్రభుత్వాలు సవితి తల్లి ప్రేమను చూపిస్తూ నేడు ఇఓఐ ద్వారా ప్రైయివేట్ కంపెనీలను చొప్పించే ప్రయత్నం జరుగుతోందని దీనిని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించమని ఆయన స్పష్టం చేశారు. దీనిలో సెయిల్, ఎన్ఎండిసి వంటి ప్రభుత్వ రంగ పరిశ్రమలు లేదా రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ఇది ప్రభుత్వ రంగం గానే కొనసాగాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో స్టీల్ సిఐటియు నాయకులు, పి శ్రీనివాసరాజు, బి అప్పారావు, యు వెంకటేశ్వర్లు, గంగాధర్, టీపీ కే రాజు, కె వి సత్యనారాయణ, నీలకంఠం, బి ఎన్ మధుసూదన్, బి మహేష్, వి డి వి పూర్ణచంద్రరావు, ఆర్ దుర్గాప్రసాద్, రామన్న, సత్యనారాయణ, ప్రచార కార్యదర్శి వి ప్రసాద్, తదితరులతోపాటు వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు మరియు అధిక సంఖ్యలో కార్మికులు ఇతరులు పాల్గొన్నారు.

# అపరిష్కృత సమస్యలను సత్వరం పరిష్కరించాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి మండలం సిరసపల్లి ప్రాంతంలో వివిధ కారణాలవల్ల అపరిష్కృతంగా ఉన్న సమస్యలను సత్వరం పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆదేశించారు. అనకాపల్లి మండలం సిరసపల్లి గ్రామంలో మంగళవారం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా 84 వ వార్డులో కోటి 30 లక్షల రూపాయలతో నిర్మించిన వైయస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంత్రి అమర్నాథ్ ప్రారంభించారు. ఆస్పత్రిలో అందుబాటులో ఉన్న మందులను ఆయన పరిశీలించారు. ఈ ఆసుపత్రిలో రోగులకు అందించనున్న వైద్య సదుపాయం గురించి ఆయన డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఈ ఆసుపత్రి ఆనుకొని ఉన్న ఖాళీ స్థలంలో సి ఎస్ ఆర్ నిధులతో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి జీవీఎంసీ నుంచి అవసరమైన అనుమతులు రప్పించాలని మంత్రి అమర్నాథ్ అధికారులకు సూచించారు. అనంతరం ఎన్టీఆర్ కాలనీలో పర్యటించిన మంత్రి అమర్నాథ్ దృష్టికి అక్కడి కాలనీ వాసులు కమ్యూనిటీ హాల్ సమస్య గురించి వివరించారు. ఈ కమ్యూనిటీ హాల్ నిర్మాణం మధ్యలోనే నిలిచిపోవడంతో తాము దీనిని వినియోగించుకోలేకపోతున్నామని స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన మంత్రి వెంటనే ఈ కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. అదేవిధంగా 20 లక్షల రూపాయలు వ్యయంతో చేపట్టనున్న ఇంటర్నల్ సిసి రోడ్లు, కాలువలు, ఆర్ సి సి కల్వర్టు నిర్మాణ పనులకు మంత్రి అమర్నాథ్ శంకుస్థాపన చేశారు. ఇలా ఉండగా గడపగడపకు వెళుతున్న మంత్రి అమర్నాథ్ వికలాంగుని వద్దకు వెళ్లి పింఛన్ సక్రమంగా అందుతోందా? లేదా? అని అడిగి తెలుసుకున్నారు. తను ఇల్లు నిర్మించు కోవాలనుకుంటున్నానని, తనకు ఆర్థిక సహకారం అందించాలని కోరాడు. మంత్రి స్పందిస్తూ తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని, మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసేందుకు తమ ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలోకి తీసుకురావాలని కోరారు. గడపగడపకు మన ప్రభుత్వం పేరుతో ప్రజా సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తున్నామని, గత ప్రభుత్వాలు ఏవి ఇటువంటి కార్యక్రమం చేపట్టలేదని ఆయన అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న వారు క్షేత్రస్థాయిలో జరుగుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు గురించి తెలుసుకొని మాట్లాడాలని ఆయన హితవు పలికారు.

ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్, ఎంపీపీ గొర్లి సూరిబాబు, కార్పొరేటర్ ఎం. నీలబాబు మార్కెట్ కమిటీ ఛైర్మన్ పలకా యశోద రవి, జేసీఎస్ ఇంచార్జి కొణతాల మురళీ కృష్ణ, 84 వ వార్డు వైసిపి నాయకుడు ఈగల మహేష్, కే సురేష్, గొల్లవిల్లి నరసింగరావు, కోరుకొండ రాఘవ, ఆళ్ల నాగేశ్వరరావు, కె.శంకర్, మలసాల కిషోర్, తదితరులు పాల్గొన్నారు..

# దివ్యాంగుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే ధర్మశ్రీ



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** దివ్యాంగుల విద్యార్థులకు ప్రభుత్వం అన్ని రకాల సేవలు మరియు సదుపాయాలు కల్పిస్తూ దివ్యాంగుల అభ్యున్నతికి కృషి చేస్తుందని చోడవరం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ చీఫ్ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు.

మంగళవారం రావికమతం మండలం మేడివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన సహిత విద్యా కార్యక్రమంలో భాగంగా దివ్యాంగ విద్యార్థులకు 8 వీల్ చైర్లు, 2 ట్రై సైకిల్స్ , రెండు సీపీ చైర్లు,8 వినికిడి యంత్రాలతో పాటు బుద్ధిమాంద్యం గల 31 మంది దివ్యాంగ విద్యార్థులకు ఎం.ఆర్.కిట్లు (భోదనోపకరణ సామాగ్రిని) ఎమ్మెల్యేశ్రీ కరణం ధర్మశ్రీ , ఎంపీపీ పైల రాజు , జడ్పిటిసి ఆదిమూర్తి రమణమ్మ ,అనకాపల్లి జిల్లా సమగ్ర శిక్ష సహిత విద్య సమన్వయ అధికారిని శకుంతల, ప్రధానోపాధ్యాయురాలు ఎం.జయలక్ష్మి చేతుల మీదుగా దివ్యాంగ విద్యార్థులు అందించారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ గారు మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులు కూడా సాధారణ విద్యార్థుల వలె అన్ని రంగాల్లో విజయాలు సాధిస్తున్నారు.

ప్రభుత్వం సాధారణ విద్యార్థులతో పాటు దివ్యాంగ విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తూ అదనంగా ప్రత్యేకమైన సేవలు మరియు సౌకర్యాలు అందజేస్తుంది. దివ్యాంగుల సేవయేవిశ్వమానవసేవ అని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా సమగ్ర శిక్ష సహిత విద్య సమన్వయ అధికారిని శకుంతల మాట్లాడుతూ రావికమతం మండలానికి మూడు లక్షలు రూపాయలు విలువ చేసే 31 మంది దివ్యాంగ విద్యార్థులకు ఎం.ఆర్ కిట్లు ను, రెండు లక్షల రూపాయలు విలువ చేసే 8 వీల్ చైర్లు, రెండు ట్రై సైకిల్స్, 8 వినికిడి యంత్రాలను అందించడం జరిగింది అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్ర శిక్ష నుండి దివ్యాంగ విద్యార్థులకు ఎస్కార్ట్ అలవెన్స్, ట్రాన్స్పోర్ట్ అలవెన్స్, హోం బేస్డ్ అలవెన్స్ మరియు గర్ల్స్ స్టైఫండ్ కూడా అందించడం జరిగిందని అన్నారు.దివ్యాంగ విద్యార్థులందరికీ ఉపకరణాలు మరియు ఎం.ఆర్ కిట్లు రావడానికి ప్రత్యేక ఉపాధ్యాయులు మహాలక్ష్మి నాయుడు, జగన్నాథ నాయుడుల కృషి కృషితో జిల్లాలో అత్యధికంగా 34 మంది 9 మరియు 10వ తరగతి చదువుతున్న దివ్యాంగ విద్యార్థులకు నేషనల్ స్కాలర్షిప్ రావడం జరిగింది అని, అలాగే 31 మంది దివ్యాంగ విద్యార్థులకు ఎం.ఆర్ కిట్లు కూడా రావడం జరిగింది అని అన్నారు.

ఈ కార్యక్రమంలో రావికమతం మండలం ఎంపీపీ పైల రాజు గారు, జడ్పిటిసి ఆదిమూర్తి రమణమ్మ గారు, ప్రెసిడెంట్ శివ గారు, పాఠశాల చైర్మన్ శేషు, ఎంపీటీసీ జి సత్యప్రసాద్, మండల విద్యాశాఖ అధికారిని జయలక్ష్మి,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.జయలక్ష్మి, ప్రత్యేక ఉపాధ్యాయులు మహాలక్ష్మి నాయుడు జగన్నాథ నాయుడు, దివ్యాంగ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.






VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Visakhapatnam : Cell : 9346314199, Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921,
Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389, Cheedikaada : Cell: 97686 33999, Gaajuwaaka : Cell: 70139 78488